నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, అక్టోబర్ 2023
16 పేజీలు





## ఎస్ఐలుగా పదోన్నతి



16లో...

# సందడి షురూ



**ప్రభాతవార్త సూర్యాపేట**

కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో రాజకీయపక్షాల్లో హడావుడి ప్రారంభమైంది. ఎక్కడా చూసినా ఎన్నికల షెడ్యూల్ చర్చే జరుగుతుంది. ఇక ఎన్నికల ప్రవర్తనానియమావళి అమల్లోకి రావడంతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు బ్రేక్ పడింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయి నూతన ప్రభుత్వం ఏర్పడేంతవరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉండదు. ఎన్నికల కమిషన్‌ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం పోలీసుశాఖ అధికారులు మరింత నిఘా పెంచనున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంతవరకు సుమారు రెండు నెలల సమయం ఎంతో కీలకం. అధికారులు ఎంతో అప్రమత్తంగా ఉండాలి.

- ఎన్నికల షెడ్యూల్ విడుదల
- అమల్లోకి ఎన్నికల ప్రవర్తనానియమావళి
- ఊపందుకోనున్న ప్రచారం
- ప్రారంభమైన ఎన్నికల హడావుడి
- మరింత పెరగనున్న నిఘా

2

## అమలులో ఎన్నికల ప్రవర్తనానియమావళి



16లో...

ప్రభాతవార్త సూర్యాపేట : ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ప్రవర్తనానియమావళి అమలులో ఉంటుందని ఎన్నికలనిర్వహణలో భాగంగా ఎంసిసిని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.

- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులను నిర్వహించాలి
- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు
- ప్రతి జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## వందలాది విద్యార్థులకు ఒక్క కళాశాల లేకపోయే



**మునుగోడు, ప్రభాతవార్త :** మునుగోడు ముంపులో చదువులు మూలుగుతుంది. విద్యార్థుల భవిష్యత్ పతనం అవుతుంది. పల్లె చదువులమ్మకు ప్రాణం పోతుంది.... ఎందుకమ్మా .. మునుగోడు అంటే అంత నిర్లక్ష్యం..? మునుగోడు విద్యార్థిని బిడ్డలు నల్లగొండ నడిబొడ్డున తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నెత్తుటి చుక్కలతో పురుడు పోసినందుకా..? విద్యార్థుల గర్జనలు పెట్టి ఉద్యమం ఉధృతం చేసినందుకా.. విద్యార్థుల పునాదులపై రాష్ట్రం ఏర్పడినందుకా..? ఎందుకయ్యా విద్యార్థులపై అంత వివక్షత.. నీళ్ల కోసం, నిధుల కోసం, చదువుల కోసం, ఉద్యోగాల కోసం, వైద్యం కోసం తెగించి కొట్లాడిన తెలంగాణ రాష్ట్రంలో నేడు మును గోడు విద్యార్థులు పడుతున్న కష్టాలు అంతా ఇంతా కాకపోయే...

2లో..

- విద్యార్థుల కష్టాలు అంతా ఇంతా కాదయ్యో
- రాష్ట్రం ఏర్పాటు విద్యార్థుల పునాదులపైనే
- దూరం వెళ్లలేక మధ్యలోనే విద్యార్థుల చదువులు

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ :** భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్రస్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన

2లో...

# సందడి షూరు

మొదటి పేజీ తరువాయి

నగదు పంపిణీ, మద్యం సరఫరా తదితర విషయాల్లో ముందు జాగ్రత్తగా వ్యవహరించాల్సి వుంటుంది. నవంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయాలి. పరిశీలన 13వ తేదీన జరుగుతుంది. నవంబర్ 15 వరకు నామినేషన్లు ఉపసంహరించుకునే అవకాశం కల్పించారు. నవంబర్ 30 ఎన్నికలు, డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఫలితాల అనంతరం కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో రాజకీయపక్షాలు ప్రచారం ముమ్మరం చేయనున్నాయి. కాంగ్రెస్, బిజెపి,వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ తెలంగాణ జనసమితి తదితర పార్టీలు అభ్యర్థులను ప్రకటించాల్సి వుంది. ఆయా పార్టీల అభ్యర్థుల టికెట్లు ఖరారు కాగానే ప్రచారం జోరుపెంచనున్నారు. ఈ నెల 14 తరువాత అన్ని పార్టీల అభ్యర్థులను ఖరారు చేయనున్నారు. రెండు నెలల పాటు రాష్ట్రంలో ఎన్నికల పండుగ జరుగనుంది. అప్పుడే సందడి ప్రారంభమైంది. పోలీసుశాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేయనున్నారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎత్తులు, పై ఎత్తులు వేయనున్నారు. ఇప్పటికే పార్టీలలో చేరికలు కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నేపథ్యంలో ఆయా పార్టీల్లోకి చేరికలు మరింత పెరగనున్నాయి. ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహాలు రూపొందించే పనిలో నిమగ్నమవుతున్నారు. నోటిఫికేషన్ రావడంతో ఎన్నికల ప్రవర్తనానియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు ఒకవైపు హోంశాఖ, ఒకవైపు పోలీసుశాఖ మరోవైపు అధికారయంత్రాంగం నిఘా పెంచింది. అధికార పార్టీ నేతలు అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరు చేయకూడదు. సంక్షేమ పథకాలను ప్రకటించకూడదు. ప్రజలకు హామీలు ఇవ్వవద్దంటూ కమిషన్ ఆదేశించింది. ఏ మాత్రం ప్రవర్తనానియమావళిని ఉల్లంఘిస్తే అధికారులు చర్యలు తీసుకోనున్నారు. ఈసారి ఎన్నికల్లో 80 సంవత్సరాలునిండిన వారు ఇంటి వద్ద నుంచే ఓట్లు వేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించింది. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈవిఎంల పరిశీలన కూడా పూర్తిగావించారు. అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి అక్టోబర్ 4 వరకు ఒక్కొక్కటిగా పనులు పూర్తి చేసి ఎన్నికల నిర్వహణకు సిద్ధమయ్యారు. చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచనున్నారు. ఆయా జిల్లాల ఎస్పిలు పోలీసు అధికారులతో సమావేశాలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. శాఖాపరంగా ఎన్నికల ప్రవర్తనానియమావళి ప్రకారం తనిఖీలు చేపట్టి డబ్బు, మద్యం, అక్రమంగా రవాణా కాకుండా చూడాలని పోలీసుబాస్‌లు ఆదేశించారు. పరిస్థితులను గమనిస్తుంటే ఈసారి ఎన్నికల్లో నిఘా మరింత పెంచనున్నారు. ఇదిలా ఉండగా ఎక్కడైనా రాజకీయపక్షాల నాయకులు ఎన్నికల ప్రవర్తనానియామవళిని ఉల్లంఘిస్తే సంబంధిత అధికారులకు వెంటనే ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం అవుతున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడితే ఆధారాలతో సహా ఎలక్షన్ కమిషన్‌కు విన్నవించేందుకు సిద్ధపడుతున్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో అధికారులు కూడా ఏఏ పార్టీ నుంచి విమర్శలు రాకుండా ఉండేలా విధులను చిత్తశుద్ధితో నిర్వహించనున్నారు. లేని పక్షంలో అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది. గత కొంతకాలంగా అభివృద్ధి కార్యక్రమాల్లో నిమగ్నమైన అధికార పార్టీ నేతలు సైతం ఇక వాటికి ఫుల్‌స్టాప్ పెట్టి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేయనున్నారు. అభ్యర్థులను ఖరారు చేయని పార్టీలు టికెట్ల కేటాయింపు పనుల్లో నిమగ్నమయ్యారు.

# సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి



-ఏపీజీవీబీ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**మోటకొండూర్ అక్టోబర్ 9, ప్రభాతవార్త :** సైబర్ క్రైం నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ శోభన్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఏపీజీవీబీ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ కళాబృందంచే రైతులకు ఖాతాదారులకు ప్రజలకు ప్రధానమంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి సురక్ష, జనరల్ ఇన్సూరెన్స్, గోల్డ్ లోన్స్, రైతుల క్రాప్‌లోన్స్, వాహనాల కొనుగోలు లోన్స్, మహిళలకు డ్వాక్రా సంఘాల రుణాలపై ఎడ్యుకేషన్‌పై ఏటీఎంలో అందరూ వాడాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ళు క్రైం అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీధి నాటకం ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్, మురళీ, మనోహర్, కళాజాత బృంద సభ్యులు శివశంకర్, రఘురాం, బ్యాంకు ఖాతాదారులు, గ్రామప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వందలాది విద్యార్థులకు ఒక్క కళాశాల లేకపోయే

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రం ఏర్పడితే మునుగోడు గోడు పోతుందని ఉన్నత చదువులకోసం ప్రభుత్వ కళాశాలలు ఏర్పడతాయని గంపెడాశతో ఎదురు చూస్తున్న నిరుపేద విద్యార్థుల కళ్లల్లో కారం చల్లారంటూ మనోవేదన చెందుతున్నారు. తల్లిదండ్రులు తమ ప్లిల్లల భవిష్యత్ కోసం ఎన్నో ఆశలు పెట్టుకొని రాత్రి పగలు తేడా లేకుండా చమటోడ్చి కష్టపడి ఒక పూట పస్తులుండి పిల్లలను చదివిస్తున్నారు. అట్లాంటినిరుపేద తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న కలలు, పెంచుకున్న ఆశలు విద్యార్థుల భవిష్యత్ మండల కేంద్రంలో నేడు అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కొంపల్లి, పలివెల, మునుగోడు, గూడపూర్‌లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రతిసంవత్సరం దాదాపుగా 500 మంది 10వ తరగతి పరీక్షలు అవుతున్నారు. వందలాది మంది విద్యార్థులకు మండలకేంద్రంలో ఒక్క ప్రభుత్వ కళాశాల లేకపోయేనని కంట తడి పెట్టుకుంటున్నారు. ఇంటర్ పై చదువుల కోసం ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు లేక దాదాపు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌటుప్పల్, నల్లగొండ కేంద్రాలకు వెళ్లి చదవాల్సి వస్తుంది. కొంతమంది నిరుపేద తల్లిదండ్రులు ఆర్థిక సమస్యలతో దూర ప్రాంతాలకు పంపించి చదివించలేని పరిస్తితి. విద్యార్థుల చదువులను మధ్యలోనే నిలిపివేసి వ్యవసాయానికి లేదా కూలీ పనులకు వెళ్లడం గమనించదగ్గ విషయం. ఎన్నో కలలతో కష్టపడి చదివించిన నిరుపేద తల్లిదండ్రుల ఆశయాలను సాధించలేకపోతున్నామని, పై చదువులు చదవలేక ఉన్నత శిఖరాలు చేరలేకపోతున్నామని విద్యార్థినీ, విద్యార్థులు తమ మనస్సులను బండరాయి చేసుకొని బాధలు అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో ప్రభుత్వ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలను మండలంలోని విద్యార్థులు, తల్లిదండ్రులు వేడుకొంటున్నారు.

# కల్వర్ట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



మోటకొండూర్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :

మోటకొండూర్ మండలంలోని రాయికుంటపల్లి నుండి మేడికుంటపల్లి వెళ్ళే మార్గమధ్యలో ఉన్న కల్వర్టు నిర్మాణ పనులకు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సహకారంతో సీడీపీ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు కాగా సోమవారం ఎంపీపీ పైళ్ళ ఇందిరా సత్తనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, గ్రామాలకు సీఎం కేసిఆర్‌తో మహర్దశ పట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, పీఎస్ఎస్ వైస్‌చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, రైతు బంధు సమితి కన్వీనర్ భూమండ్ల అయిలయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం, కొంతం అంజిరెడ్డి, వార్డు సభ్యులు మోకాళ్ళ కవితా అనంతరెడ్డి, నాయకులు పన్నాల నవీన్‌రెడ్డి, నల్ల జహంగీర్, పల్లపు మధు, భువనగిరి నర్సింహా, ఎదుళ్ళ సతీష్‌రెడ్డి, రామిడి విఠల్‌రెడ్డి, పైళ్ల మైసిరెడ్డి, కొండమడుగు విరనర్సింహా, పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి



మొదటి పేజీ తరువాయి

వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్,ఎస్.పి.అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్‌లతో కలిసి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు,నాయకుల ఫోటోలు,వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటోలను తొలగించాలన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ప్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్‌లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలన్నారు.

# యాదాద్రి జిల్లాలో మరో కొత్త మండలం ఆవిర్భావం

వలిగొండ, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో మరో కొత్త మండలం ఆవిర్భవించింది. వలిగొండ మండలం మొత్తం 37 గ్రామపంచాయతీలు ఉండగా 10 గ్రామాలను కలుపుతూ మత్స్యద్రి వేములకొంఆరూర్ పేరుతో కొత్త మండలం ఏర్పడంది. వేములకొండ, ఆరూర్, వెంకటాపురం, గోపరాజుపల్లి, దుప్పల్లి, నర్సాపురం, గుర్నాత్‌పల్లి, చిత్తాపురం, గంగాపురం, ముద్దాపురం గాలతో మండలం ఏర్పడింది. నూతన మండలం ఏర్పాటుతో ఆయా గ్రామాలు హర్షం వ్యక్తం చేస్తూ నూతన మండల ఏర్పాటుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక: ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:
ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిడమ నూరు మండలం ఇండ్లకోటయ్యగూడెం గ్రామ పంచాయతీ మారుతి గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ వార్డు మెంబర్ దండు సరితశ్యామ్, కార్యకర్తలు శిగిలంపల్ల నరేష్, షేక్ సైదులు తదితరులు


చేరగా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సత్యపాల్, మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, రామకృష్ణ, దొరేపల్లి వెంకటేశ్వర్లు, అన్నె బోయిన కొండలు, మాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం సీఐ గాంధీ నాయక్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:



శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని హాలియా సీఐ గాంధీనాయక్ అన్నారు. సోమవారం ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, పోలీస్ శాఖ అధ్వర్యంలో హాలియాలో కవాతు నిర్వ హించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రజలకు భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రతా చర్యలు తీసుకుంటామ మన్నారు. కార్యక్రమంలో ర్యాపిడ్‌యాక్షన్ ఫోర్స్ కమాండర్ భాషేల్, హాలియా ఎస్.ఐ. శోభన్‌బాబుతో పాటు ముగ్గురు సీఐలు, 13 మంది ఎస్.ఐ.లు,100, ఆర్ఏఎఫ్ కానిస్టేబుల్స్, పోలీసులు పాల్గొన్నారు.

# మండలాభివృద్ధికి కృషి చేయాలి: ఎంపీపీ సుమతిపురుషోత్తం

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:
అనుముల మండల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేయాలని అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం అన్నారు. సోమవారం అనుముల మండల సర్వ సభ్య సమా వేశాన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి 17 మంది సర్పంచ్‌లు, ఏడుగురు అధికారులు గైర్హాజరు కావడంతో సభ మొక్కుబడిగా సాగింది. వచ్చిన అధికారులు తూతూ మంత్రంగా ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సమస్యలు చర్చకు రాకుండానే గంటలోనే సమావేశాన్ని ముగించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జవ్వాజి



వెంకటేశ్వర్లు, ఎంపీడీవో లక్ష్మి, వైస్ ఎంపీపీ మాలే అరుణ సత్య నారాయణరెడ్డి, సూపరిడెంట్ సమ్మద్, ఎమ్ఈవో బాలునాయక్, పంచా యతీ రాజ్ ఏఈ సాయి, ఏవో సంతోషి, సీడీపీవో పద్మావతి, ఏపీఎం కళా వతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# న్యాయవాధుల అక్రమ అరెస్టు హేయమైన చర్య

చౌటుప్పల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



న్యాయవాధిని అక్రమంగా అరెస్టు చేయడం తగదని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకిటి నర్సింహారెడ్డి ఆరోపించారు. మేడ్చల్ కోర్టుకు చెందిన న్యాయవాధి భిక్షపతిని అరెస్టు చేయడంను నిరసిస్తూ చౌటు ప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ముందు న్యాయ వాధులను నిరసన తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా న్యాయ వాధులను అరెస్టు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాల పరమేష్, న్యాయవాధులు పిట్ల భిక్షమయ్య, జెల్లా రమేష్, జె.శేఖర్, స్వాతి, బడుగు శ్రీకాంత్, ఎండి.ఖయ్యూం, సత్యనారాయణ, జ్యోతి తదితరులున్నారు.

# ఘనంగా కన్సీరాం వర్ధంతి వేడుకలు

చౌటుప్పల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



బిఎస్‌పి అధినేత స్వర్గీయ కాన్షీరాం 17వ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ఈ కార్యర్కమంలో మస్కు నర్సింహ, మారయ్య, కత్తుల పద్మ, నర్సింహ, కత్తుల పరమేష్, లింగస్వామి, నరసింహ, మాద రమేష్, చుక్క రాములు, ఉదయ్, తరుణ్, హరిక్రిష్ణ, రవితేజ, వెంకటేశం, నితీష్, యాదగిరి తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణం కోసం విరాళం

బీబీనగర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురం ఎస్సీ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణం కోసం ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ.20 వేల నగదును సోమవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఎంపిటిసి నరేందర్‌రెడ్డిని అభినందించారు.

# అదిమళ్ల వెంకటేశ్వర్లును పరామర్శించిన ఏకే పౌండేషన్ చైర్మన్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:



బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేశ్వర్లు పక్షవాతంతో మిర్యాలగూడ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందు తుండగా సోమవారం ఏకే పౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ పరామర్శించారు. ఈసందర్భంగా అరోగ్య విషయా లను అడిగి తెలుసుకొని కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.

# రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట: కంకణాల నివేదితరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 9:
కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కంకణాల నివేదితరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో గడపగడపకు బీజేపీ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ యోజన ద్వారా 12 కోట్ల మంది రైతులకు ఏడాదికి 1000 అందజేస్తున్నామన్నారు. కిసాన్ క్రెడిట్ ద్వారా 4 కోట్ల రైతులకు 1.7 లక్షల కోట్లు క్రెడిట్ చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అదరించాలని కోరారు. కార్యక్రమంలో హాలియా టౌన్ ప్రెసిడెంట్ నంద్యాల ప్రవీణ్‌కుమార్, అనుముల మండల జనరల్ సెక్రటరీ కృష్ణ, వెంకటేష్, కత్తుల సైదన్న, పునీత్, రాజేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## COURT NOTICE

IN THE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI

O.S.NO. 1298 OF 2022

BETWEEN:
Y.Venkatesh ...Plaintif

AND

J. Achuth Reddy ...Defendant

To
J. Achuth Reddy, S/o. Sanjeeva Reddy, Aged about 41 Years, Occ: Business, C/o. Saga Jalander Reddy, R/o. H.No.26-37,Saraswathi Nagar, Road No.7, Thadakamalla Road, Miryalaguda Town and District.

Please take notice in the above case that the Plaintiff has filed a suit for recovery of money against you for Rupees 5,17,000/- vide O.S.No.1298 of 2022 in the file of II Addl. Senior Civil Judge, at: Malkajgiri and the same is pending coming for your appearance. So make it Convenient to appear on 20-10-2023 at 10:30 A.M., in person or through an advocate fails which expare decree will be passed against you.

(BY ORDER OF THE COURT)

N. PRASANNA KUMAR,
ADVOCATE,
Office: 2-3-35/4/A, Devilal Complex, Main Road Uppal, Medchal-Malkajgiri District-500039

## మౌలిక వసతుల కల్పనకు కృషి

-ఖానాపురంలో రూ.10లక్షల మెటల్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

-ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు

*అనంతగిరి, (ప్రభాతవార్త :*

స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఎంపీపీ చుందూరు వెంకటేశ్వరరావు అన్నారు. అనంతగిరి మండల ఖానాపురం గ్రామంలోని వెంకట్రామపురం ప్రధాన రహదారి నుండి కోదాడ పెద్ద చెరువు వరకు రెండు కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు నిర్మాణానికి ఎస్‌డిఎఫ్ రూ.10లక్షలతో చేపట్టే శంకుస్థాపన పనులను సోమవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..అనంతగిరి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో రైతులకు మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ ఏలు



గురి సైదమ్మ, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి సంతోష్, మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, వార్డు మెంబర్లు గింజుపల్లి జగ్గయ్య, గోవింద లింగయ్య, గుండ్లపల్లి కల్పన, కార్యదర్శి అక్షయ తేజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశ చిత్రపటంలో రాష్ట్రానికి సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి కేసిఆర్

*కోదాడ రూరల్, (ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశ చిత్రపటాల్లో రాష్ట్రానికి సముచిత స్థానం కల్పించారని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కోదాడ పట్టణంలో మున్సిపాలిటీకి మంజూరైన రూ.25కోట్ల పనులకు సంబంధించి ఆయన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉందని కొనియాడారు. ఎన్నికలకు ఇచ్చిన హామీలతోపాటు ఇవన్నీ హామీలను కూడా నెరవేర్చి ప్రజల మనసులలో చిరస్థాయిగా నిలిచారని అందుకే మూడవసారి ఆయన నేతృత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. కోదాడ మున్సిపాలిటీ సర్వంగ సుందరంగా తీర్చిదిద నందుకు నిధులు మంజూరు చేసిన పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో



పట్టణంలో టిఆర్ఎస్ ప్రత్యేక మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు మున్సిపాల్ అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గిరిజన గ్రామాల రోడ్లకు మహర్దశ

### -నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్లు

### -దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

*దేవరకొండ (ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో గ్రామాల రోడ్లకు మహర్దశ రావడం జరిగిందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం కసారం వద్ద రూ.5.20కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు, గొట్టి ముక్కుల గ్రామంలో రూ.2.14కోట్లతో చేపడుతున్న బిటీటీ రోడ్డు రెన్యూవల్ పనులకు, అమ్మాటివాని గూడెం తండా వద్ద రూ.59లక్షలతో చేపడుతున్న కాల్వ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా వ్యవస్థ మెరుగు పరి చేందుకు ప్రభుత్వం రోడ్లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి బిటి రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం బిటి రోడ్ల నిర్మాణానికి అధిక



ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచులు యాదయ్య, అయ్యన్న, అంజయ్య, దిబొడ్డు గోపాల్ గౌడ్, ముదిగొండ సంజీవ, ఎరుకలి యాదయ్య, వాడిత్య దిప్ల, బాధ్య నాయక్, గంగలి పర్వతాలు, అదరపు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలిః ఎస్‌ఎఫ్ఐ

*హాలియా, (ప్రభాతవార్త, అక్టోబర్ 9ః*




రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ ఎఫ్ఐ సాగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీస్, కోరేరమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ముట్టడిస్తుంటే పోలీసులు మార్గమధ్యంలోనే పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, కస్తూర్బా గుకులానికి సొంత భవనాలు లేక అనేకి బ్బందులు ఎదుర్కొంటూన్నరని, హాస్టల్‌లో 33.66 పైసలతో నాణ్యమైన భోజనం అందించడం ఎలా సాధ్యమవుతుందని, 5,177 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్ మెంట్‌లను విడుదల చేయా లన్నార. ? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల మీద సవతితల్లి ప్రేమ చూపకుండా విద్యార్థులకు న్యాయం చేయాలని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## అన్ని సమాజిక వర్గాలకు సమాన గుర్తింపు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 (ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాలకు సమానమైన గుర్తింపును అందిస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి,నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యఓఉడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి.సోమవారం మండల కేంద్రంలో రెడ్డి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఐఆర్ 18 శాతం ఇవ్వాలి

*నడిగూడెం, అక్టోబర్ 9 (ప్రభాతవార్త*

ఉద్యోగులకు ఐఆర్18 శాతం ఇవ్వాలని మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మోతీలాల్ కోరారు. ప్రభుత్వం కేవలం 5 శాతం మాత్రమే ఐఆర్ ప్రక టించడం సరైంది కాదన్నారు. కొంత కాలంగా ఉపాధ్యాయులు ఐఆర్ ప్రకటించడంలో ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశించగా నిరాశే మిగిల్చిందన్నారు. ఏండ్ల తరబడి పోరాటాలు చేస్తూ ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. 18 శాతం నుంచి 20 శాతం వరకు ఐఆర్ పెంచాలని డిమాండ్ చేశారు.


## కాంగ్రెస్ గ్యారంటీలను ఆదరిస్తున్న ప్రజలు

*నడిగూడెం, అక్టోబర్ 9 (ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకురి వెంకట్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్ఠానం ప్రజలకు ప్రయోజనం కల్పించాలనే ఉద్దేశంతో గ్యారంటీ కార్డులను ప్రవేశపెట్టిందన్నారు. అధికారంలోకి వస్తే తప్పనిసరిగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలంలో రెండు రోజుల పాటు మాజీ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతిరెడ్డి చేపట్టిన ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన లభించిందన్నారు. గ్యారంటీ కార్డులు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తాయన్నారు.

## రైతులందరికి రుణాలు మాఫీ చేయాలి

*కోదాడ రూరల్, (ప్రభాతవార్త:*



రాష్ట్రంలో రైతులందరి రుణాలు ఏకకాలంలో మాఫీ చేసి వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపా ధ్యక్షులు బొల్లు ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలపై ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు లక్షలోపు రుణాలు అన్ని మాఫీ చేస్తామని చెప్పి నేటికీ ముప్పై శాతం మాత్రమే రుణమాఫీ చేయడం తో డెబ్బైశాతం మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే మిగిలిన రైతులందరి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇప్పించాలని అన్నారు. పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి, షేక్ లతీఫ్, మాతంగి ప్రసాద్, గాంధీ, తమ్మినేని రమేష్, మందారపు బిక్ష్మయ్య, కొండ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త:*

కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం నాగు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు 2023-24 విద్యాసంవత్సరం నకు గాను కళాశాలలో ఖాళీగా ఉన్న సర్టిఫికేట్ తెలుగు-1, రాజనీతి శాస్త్రం-2 పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. నెట్,సెట్,పిహెచ్‌డితో పాటు బోధన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు. ఈ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 12వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 13వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

## యువత స్వయం ఉపాధిని సాధించాలి

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



యువత స్వయం ఉపాధిని సాధించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. సోమవారం మండలకేంద్రంలో మెట్టు శివశంకర్ నూతనంగా ఏర్పాటుచేసి ధన్విక మెడికల్ షాప్, ఫస్ట్ఎయిడ్ సెంటర్‌ను మాజీ ఎమ్మెల్యే వీరేశం ప్రారంభించారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ యువత తాము స్వయం ఉపాధిని పొందుతూ నలుగురికి ఉపాధి కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, గడుసు శంకర్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, అయితగోని నారాయణ, గడుసు సుధీర్‌రెడ్డి, పిన్నపురెడ్డి మధురెడ్డి, దాసరి యాదగిరి, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు పరమేష్, మన్నెం మణిదీఫ్, ఐతగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి వీరేశం పరామర్శ

కట్టంగూర్,అక్టోబర్ 9 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతిచెందిన లింగాల సంధ్య మృతదేహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, దాసరి యాదగిరి, మర్రి రాజరత్నం, రెడ్డిపల్లి వీరస్వామి, గుండు పరమేష్, మన్నెం మణిదీఫ్, ఐతగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీఎమ్మెల్యే వీరేశం పరామర్శ

చిట్యాల రూరల్, అక్టోబరు9 ప్రభాతవార్త



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గోపగోని శంకర్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం సోమవారం గ్రామంలోని బాధిత కుటుంబాన్ని కలిసి తన సంతాపాన్ని తెలిపారు. అనంతరం సదరు కుటుంబానికి 20వేల రూపాయల నగదును అందించారు. అలాగే గ్రామానికి చెందిన చేపూరి బాబూరావు, గుంటోజు సుమలత ప్రమాదవశాత్తు వేర్వేరు ఘటనల్లో గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతుండగా వారికి 10వేలు రూపాయల చొప్పున నగదును అందించారు. ఈ కార్యక్రమంలో కాటం వెంకన్న, కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి, కందిమళ్ళ జైపాల్‌రెడ్డి, నీలకంఠం లింగస్వామి, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, నీలకంఠం రాజు తదితరులు పాల్గొన్నారు

# అర్హులందరికీ 'దళితబంధు' వర్తింపజేయాలని ధర్నా

చిట్యాల రూరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అర్హులైన దళితులకు దళితబంధు పథకం వర్తింపజేయకుండా ఆర్థికంగా ఉన్నవారినే ఎంపిక చేస్తున్నారని ఆరోపిస్తూ చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామ దళిత మహిళలు పలువురు ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు తమ అనుచరులకు, అనుకూలమైన వారికి దళితబంధు పథకాన్ని కట్టబెడుతున్నారంటూ ఆరోపించారు. గ్రామంలో దాదాపు వందకు పైగా దళిత కుటుంబాలు ఉండగా, అందులో బీఆర్ఎస్ కు చెందిన కొంతమందిని మాత్రమే ఎంపిక చేసినట్లు తెలిసిందన్నారు. దళితబంధు పథకం వర్తించినవారే ప్రభుత్వానికి ఓట్లు వేస్తారా అంటూ ప్రశ్నించారు. దళితబంధు పథకాన్ని అర్హత కలిగిన వారికి కాకుండా ఆర్థికంగా ఉన్నవారికి ఇచ్చి దళిత కుటుంబాల మధ్య గొడవలు కాకుండా, ప్రభుత్వం దళితబంధు ఇస్తే గ్రామంలో అందరికీ ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా దళితబంధు పథకాన్ని అర్హులైన అందరికి ఇవ్వాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యురాలు మేడి సంతోషలింగస్వామి, మేడి లక్ష్మమ్మ, స్వరాజ్యం, ఫకీర్, ముత్తయ్య, యాదయ్య, అశోక్, లింగస్వామి, శంకరయ్య, లింగస్వామి, నందిపాటి గణేష్, మేడి ప్రవీణ్ కుమార్, ప్రేమ్ కుమార్, కళ్యాని, మేడి అండాలు, మేడి ఉమ, నందిపాటి నరసింహ, శోభ, పద్మ, మంగమ్మ, అండాలు, శంకరమ్మ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చెగువేరా వర్థంతి

డిండి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

డిండి మండలం సిపిఐ ప్రజాభవన్‌లో ఎఐవైఎఫ్, ఎఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో కమ్యూనిస్టు గెరిల్లా పోరాటయోధుడు చేగువేరా 56వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. చేగువేరా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎఐఐజ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,ఎఐఈ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ మాట్లాడుతూ 1929లో జన్మించిన ఆయన తండ్రి బోధించిన విముక్తి పోరాటాలు, పలువురి వీర గాధల ప్రభావంతో చిన్న వయసులోనే కమ్యూనిస్టు భావాల వైపు మళ్ళి క్యూబా స్వాతంత్రం కోసం, గెరిల్లా యుద్ధం సాగించి విజయం సాధించి క్యూబా దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారు. డాక్టర్ అయిన ఆయన ప్రజల కోసం వైద్య సేవలు అందించడమే గాక, క్యూబా మంత్రిగా పనిచేశారన్నారు. యువతరం ఆయన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాడాలని వారి ఆశయ సాధన కోసం యువత అంతా ముందుకు రావాలని ఎఐవైఎఫ్ మండల అధ్యక్షులు బుషిపాక గోవర్ధన్, జంగయ్య, భాను,రాజు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




## రాజన్న ఆలయంలో ఈ నెల 15 నుంచి 9 రోజుల పాటు దేవీ నవరాత్రి ఉత్సవాలు - 22న తెప్పోత్సవం - 23న ఆయుధ పూజ

వేములవాడ, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 15 నుంచి 9 రోజుల పాటు శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నెల 23 వరకు నిర్వహించే ఉత్సవాలను ఎంతో వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. ఉత్సవాలకు ఆలయాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరిస్తారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మ వారు, ఆలయ ప్రాంగణంలో మహిషాసుర మర్దిని ఆలయం ఉండటంతో శ్రీ దేవీ శరణ్నవరాత్రులకు వేములవాడ రాజన్న ఆలయంలో ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. నవరాత్రులలో ప్రతి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు ఒడి బియ్యం సమర్పించుకునే ఆనవాయితీ అనాదిగా ఉంది. నేడు శైలపుత్రి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయంలో సత్తి పుణ్యావచనం, రుత్విగ్వరణం, అఖండ దీపారాధన, శ్రీ రాజరాజేశ్వరీ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అర్చనలు, పార్వతీ దేవికి తొమ్మిది మంది భక్తులు ప్రతి ఉదయం సాయంత్రం శ్రీ దుర్గ సూక్త ద్వారా



మహాభిషేకాలు నిర్వహిస్తారు. 12 మంది బ్రహ్మచారులతో గాయత్రి జపములు, ఐదుగురు ఋుత్విక్కులచే లలితా సహస్ర నామ స్తోత్ర సహిత ఉపచార పూజలు, సాయంత్రం పారాయణము, జపము, హోవనములు, పురాణ ప్రవచనములు జరుగుతాయి. శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మవారికి శ్రీ సూక్తం దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర శత నామసహిత, చతుష్షష్టి ఉపచార, కన్యకా సువాసినీ పూజలుచేస్తారు. ప్రతి రోజూ పెద్ద సేవ, అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఉంటుంది. అనుబంధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

### ప్రతీ రోజూ ప్రత్యేక అలంకరణలు

ఆదివారం మొదటి రోజున శైలపుత్రి అలంకారం, 16వ తేదీన సోమవారం రోజున బ్రహ్మచారిణి అలంకారం, 17వ తేదీ మూడవ రోజైన మంగళవారం చంద్రగంట అలంకారం, 18వ తేదీ బుధవారం నాల్గవ రోజున కుష్మాండ అలంకారం, 19వ తేదీ గురువారం 5వ రోజున స్కందయాత అలంకారం, 20 శుక్రవారం 6వ రోజున కాత్యాయని అలంకారం, 21వ తేదీ శనివారం ఏడవ రోజున కాళ రాత్రి అలంకారం, 22వ తేదీ ఆదివారం ఎనిమిదవ రోజున బ్రాహ్మచారిణి అలంకారం, 23వ తేదీ సోమవారం దసరా రోజున సిద్ధిదా శ్రీ మహాలక్ష్మి శ్రీ రాజరాజేశ్వరీ దేవీ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, గజావాహనంపై అంబారీ సేవ ఉంటుంది. 22వ తేదీన ఆలయ ధర్మ గుండంలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. 23వ తేదీన దసరా రోజున ఆలయంలో ఆయుధ పూజ అనంతరం భక్తులకు అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. మహాలక్ష్మి ఆలయం, జమ్మి చెట్టు వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆలయంలో నిత్య దేవీ భాగవతం, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి, రాత్రి తొమ్మిది గంటలకు నిషి పూజ అనంతరం ఏకాంత సేవ కార్యక్రమంతో నవరాత్రులు ముగుస్తాయి.

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కృషిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల రూరల్, అక్టోబరు9 ప్రభాతవార్త

నాయకులు, కార్యకర్తలు, యువత సమన్వయంతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించేందుకు కృషి చేయాలని నకిరెకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. బీఆరెస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన వీరేశం తొలిసారిగి చిట్యాల మండల పెద్దకాపర్తికి వచ్చి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, పార్టీ ప్రకటించి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి విస్తృతంగా ప్రచారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ శిశిపాల్‌రెడ్డి, కందిమళ్ళ జైపాల్‌రెడ్డి, కాటం వెంకటేశం, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, నీలకంఠం రాజు, ఒర్సు శ్రీను, చల్లమల్ల మధు, మర్రి శేఖర్‌రెడ్డి, ఏర్పుల నర్సింహ, పొట్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



# మల్యాలలో ఆగమేఘాలపై అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



మధ్యాహ్నం 12 గంటలకి ఎన్నికల కోడ్ ప్రకటన రాబోతుందన్న సమాచారంతో మల్యాల మండలంలో పలు గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్స వాలను ఆగమేఘాలపై నిర్వహిం చారు. కోడ్ అమలుకు ముందే మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ నిర్వహించారు. కొత్తపేట వద్ద నిర్మించిన బస్ షెల్టర్ ని నిర్మాణానికి మూడు లక్షల విరాళం అందించిన ముదిరాజ్ యూత్ విభాగం అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ నిర్మాణానికి సహకరించిన శేఖర్ ని సర్పంచ్ సుదర్శన్ శాలువాతో సన్మానించి అభినందించారు. కాగా మల్యాల సింగిల్ విండో నూతన భవనంతో పాటు రామన్నపేట, మేడంపల్లి లో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం కూడా ప్రారంభించారు. ఒగులాపూర్ లో మహిళా సంఘ భవనం తక్కలపల్లిలో కమ్యూనిటి భవనం పనులను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, రైతుబంధు అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రామన్నపేట సర్పంచ్ గడ్డం జలజ మల్లారెడ్డి, మేడంపల్లి సర్పంచ్ రైతు గంగ మహేశ్వరి రవి, ఒబులాపూర్ సర్పంచ్ పొన్నం సరోజ మల్లేశం, తక్కలపల్లి సర్పంచ్ కుమారస్వామి, తాటిపల్లి సర్పంజ్ జ్యోత్స్న వేణు వర్మ, మార్కెట్ కమిటి ఉపాధ్యక్షులు శివ కుమార్, ఉప సర్పంచ్ పోతరాజు శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ తాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాటిపాముల రాజేందర్, సీఈవో గోవర్ధన్, తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ అధ్యక్షులు కీసరి గణేష్ (ఆర్మీ) ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొజ్జ నర్సయ్యలు పాల్గొన్నారు.

# ఎంపీపీని పరామర్శించిన సంజయ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన తోట వెంకటేష్ తండ్రి భూమయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబసభ్యులను కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్,ఎంపీపీ తోట నారాయణలు పరామర్శించారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు భాష గంగారెడ్డి, వెంకటేశ్వర దేవాలయ చైర్మెన్ కటుకం రాజేష్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పాఠకుల కోసం స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో గల నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని, అలాగే పట్టణంలోని కళాశాల మైదానంలో వాలీబాల్ కోర్టు వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్ ను కోరుట్ల మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కౌన్సిలర్లు పెండం గణేష్, జిందం లక్ష్మీనారాయణ, పుప్పాల ఉమాదేవిప్రభాకర్, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ మజీద్, అధ్యక్షుడు గుంటుక విజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఖోఖో విజేతలకు అభినందన

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో అండర్ -14, అండర్ -17క్రీడాకారుల జిల్లా స్థాయి బాలుర ఖోఖో పోటీల్లో మొదటి స్థానం సాధించిన విజేతలను కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్ అభినందించారు. కోరుట్ల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణ పొంది పోటీల్లో విజయం సాధించడం అభినందనీయమని, ఇదే క్రీడా స్ఫూర్తితో మరెన్నో విజయాలు సాధించాలన్నారు. మోహన్‌రావుపేట్ పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈవెంట్‌లో శిక్షణ పొందిన హరీష్, సాయికుమార్, ప్రణయ్, సతీష్‌లు నలుగురు పోలీసు రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగం సాధించగా వారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ వెంకట్‌రెడ్డి గంగాధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవి, రాజు, హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సాగర్, కౌన్సిలర్లు పెండెం గణేష్, జిందం లక్ష్మీనారాయణ, క్రీడాకారులు ఎంఎ.బారీ, రాజేష్, ఆమేర్, విజయ్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్‌ను కలిసిన అంగన్‌వాడీలు

కోరుట్ల, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా వెల్ఫేర్ అధికారిగా డాక్టర్ ఆడెపు భాస్కర్ ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లీడర్లు సాయిశ్వరి, భాగ్య, వనిత, రాజమణి, ప్రేమ్, పద్మ, మమత, దయావతి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బజాజ్ పల్సర్ ఎన్ 150ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కనకప్రియ మోటర్స్ బజాజ్ షోరూంలో కొత్త బజాజ్ పల్సర్ ఎన్ 150వాహనాన్ని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆవిష్కరించారు. బజాజ్ కంపెనీ నుండి విడుదలైన ఈ ద్విచక్రవాహనం భారతదేశం మార్కెట్లో మంచి ఆధరణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు పుప్పాల ప్రభాకర్, పూల్‌సింగ్, సనావొద్దీన్, పుప్పాల నాగరాజు, షోరూం నిర్వాహకులు మచ్చ రాము తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ మాజీ చైర్మెన్ గంద్ర రాజనర్సింగరావు వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ మున్సిపల్ మాజీ చైర్మెన్ గంద్ర రాజనర్సింగరావు 7వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చాకలీ ఐలమ్మ విగ్రహం వద్ద ఆయన భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ప్రముఖ వైద్యులు అనూప్‌రావు, మాజీ కౌన్సిలర్ గంద్ర శిల్పలు మాట్లాడుతూ కోరుట్ల పట్టణాభివృద్ధి నర్సింగరావు చేసిన సేవలు మరువలేనివని, ఆయన స్మృతి కోరుట్ల పట్టణ ప్రజలకు తీరని లోటన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నం అనీల్, చీటి వెంకట్రావ్‌లతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సన్మానం

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

స్థానిక సిఇఆర్ క్లబ్‌లోనూతనంగా వచ్చిన సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మందమర్రికి బదిలీపై వెళ్లిన సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్‌కు సోమవారం ఆర్జీ 2 ఏరియా సేవా మహిళల తరుపున ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఏరియా



జిఎం ఎల్వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ సుజాత రాజేంద్ర ప్రసాద్‌ను కూడా సేవా మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సంక్షేమాధికారి ఓంకారి బాబు, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి, సేవా మహిళలు, ప్యాకల్టీ మహిళలు క్రాంతి, సుజాత, రాజేశ్వరీ, మంజులా, లత, పద్మ, విజయలక్ష్మి, కిరణ్మయి, విజయలక్ష్మి తదితరులున్నారు.

# వైద్య విద్యార్థినికి విరాళం అందజేసిన యుప్ టివి అధినేత


వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన పర్లపల్లి ప్రజల్యకు తల్లిదండ్రుల అభ్యర్ధన మేరకు యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి ఆ విద్యార్థికి కోర్స్ పూర్తయ్యే వరకు ప్రతి ఏటా తమ రైతు బంధు డబ్బుల నుండి అందజేస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం 4వ సంవత్సరం చదువుతున్నందున 20వేలు ఆమెకు అతని ప్రతినిధి బృందం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య, ప్రతినిధి బృందం శ్రీధర్, చిట్టి, లోకేష్, వంశీ కృష్ణ, బుర్ర సాగర్, చిన్నాల శ్రీకాంత్, రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు పక్కన వ్యవసాయ బావిలోకి దూసుకెళ్ళిన వ్యాన్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సోమ వారం రోజున సాయంత్రం సమయంలో రోడ్డు పక్కన గల ఓ వ్యవసాయ బావిలోకి డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యాన్ దూసుకెళ్ళి నీట మునిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవాబుపేట గ్రామంలోని మదీనా పౌల్ట్రీ ఫామ్‌లో కోడిగుడ్లు నింపు కోవటానికై వెళుతున్న క్రమంలో సుందరగిరి, నవాబుపేట గ్రామాల మధ్యలో రోడ్డు పక్కకు ఉన్న ఓ వ్యవసాయ బావిలోకి (టీఎస్ 16యూసి6154) నెంబర్ గల వ్యాన్ డ్రైవర్ అజాగ్రత్త వలన బావిలోకి దూసుకెళ్ళింది. కొద్ది సేపట్లోనే అట్టి వ్యవసాయ బావిలో వ్యాన్ నీట మునిగిపోయింది. అందులో ఉన్న డ్రైవర్ ఎండీ గౌస్‌ఖాన్‌తో కలిపి నలుగురు వ్యక్తులు గాయాలతో బయటపడినట్లు తెలిసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి రాజేష్ తెలిపారు. ప్రస్తుతానికి క్షతగాత్రులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నవి.

# పేద కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన ఆపద్బాంధువులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

నిరుపేద కుటుంబం కుటుంబ పెద్దను కోల్పోయిందని తెలుసుకున్న వెంటనే మనసున్న సమాజ సేవకులతో ఏర్పడిన మన ఆపద్బాంధవులు అనే స్వచ్ఛంధ సేవా సంస్థ ఆపన్నహస్తాన్ని అందించింది.మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన ఆకుల రవి అనే వ్యక్తి ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా గ్రామ సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్ ద్వారా విషయాన్ని తెలుసుకున్న సంస్థ సభ్యులు వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, మరియు 14 కరములు నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు సామాజిక కార్యకర్త వేముల సైదులు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని కడు బీద కుటుంబంలో అనుకోని సంఘటనలతో పెద్దదిక్కును కోల్పోయిన వారికి మనం తినే అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం చేయాలనే దృక్ఫధంతో ముందుకు సాగుతుందని ఇప్పటివరకు 4000 కుటుంబాలకు 30 లక్షల ఆర్థిక సహాయం ఫౌండేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరి సహకారంతో అందజేసినట్లు తెలిపారు.రోజు కూలి చేసుకుని పొట్ట నింపుకుని



ఇంటిఅవసారలను తీర్చే యువకుడు మృతి చెందడం బాధాకరమని, వారి కుటుంబానికి ఆర్థికంగా అన్ని రకాలుగా తరని లోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇద్దరు ఆడపిల్లలు , వృధ్ధులైన తల్లి దండ్రులతో కుటుంబ నిర్వహణ కష్టతరమని తెలుసుకుని ఫౌండేషన్ వారికి సహకారం అందించడానికి ముందుకు రరావడం పట్ల సర ్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

కుల మతాలకు అంటరానితనానికి తదితర దురాచాలను ఎప్పుడో వెలివేసినా ఇంకా కులం నుండి వెలివేయడం చోటు చేసుకోవడం శోచనీయం.ఇటువంటిదే ఒక సంఘటన వెలుగులోకి వచ్చింది. గత ఎన్నో సంవత్సరాలుగా తాము నివాసముంటున్న గ్రామంలో దేవాలయం నిర్మాణ ఖర్చుల గురించి కుల పెద్దలను ప్రశ్నించినందుకు తమను కుల బహిష్కరణ చేయడంతోపాటు పది మందిలో అవమానించడం, పరుష మాటలతో దూషించడం చేసి తమ తల్లిదండ్రులను బెదిరించారని, ఊరి నుండి తరమిస్తామని , గ్రామస్తులు కుల పెద్దల కారణంగా తమ తల్లిదండ్రులకు ప్రాణహాని ఉంచి రక్షించాలంటూ పోలీసులను ఆశ్రయించారు మండలంలోని ఎనుగులదొరి గ్రామానికి చెందిన పెంటమల్ల యాదగిరి మరియు వారి కుటుంబ సభ్యులు.వివరాలలోకి వెళ్ళగా ఎనుగులదొరి గ్రామంలో బోనాల సమయంలో తమ నుండి డబ్బులు తసుకోకపోగా బోనం కూడా



చేయకూడదని, ఇప్పుడేమో కులం నుండి వెలివేశారని, ఎవ్వరి ఇంటికి రాకపోకలు చేయొద్దని, నియమాలు విధించడంతో పాటు పదిమందిలో అవమానాలకు గురిచేయడం, దాడి చేసేంత పని చేస్తుండడంతో, గ్రామంలో ఉంటున్న తమ తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు యాదగిరి కుమారులు.అధికారులు సదరు సంఘటనపై దృష్టి ఉంచి దీని వెనుక ఉన్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వికలాంగులకు సంక్షేమ పధకాలలో రిజర్వేషన్ కల్పించాలి - విహెచ్‌పిఎస్

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు రోస్టర్ పాయింట్ 56 నుండి 10 లోపు మార్చి బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్‌పిఎస్) జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటి సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు.వికలాంగులకు 6000 రూపాయల పింఛన్, బ్యాంక్ కన్సల్‌టేషన్ లేకుండా 10 లక్షల రుణాలు, ఉచిత బస్‌పాస్, రైలు పాస్‌ల సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.అనంతరం ఆయన ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నేతన మండల



అధ్యక్షునిగా నక్క అశోక్, ఉపాధ్యక్షునిగా పర్రెపాటి గోపాల్, కమిటి సభ్యులుగా ఎస్.కె.బురాన్ బాబా, చిక్కుళ్ళ వెంకన్న, గడ్డం ఉపేందర్, దండిగ రాములు, దొండ ఐలయ్య, జటంగి మల్లయ్య, బండెర రవి,పగిళ్ళ అచ్చి రెడ్డి, అజ్జిబాబా తదితరులను ఎన్నుకున్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర్ , మండల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిటిసి హర్షిణి

రామన్నపేట, అక్టోబరు9 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మాయిగూడెంలో ఎర్ర సురేష్ ఇంటి నుండి గురజాల అంజిరెడ్డి ఇంటి వరకు అలాగే పొట్లచెరువు రాములు ఇంటి నుండి కప్పల రవి ఇంటి వరకు 10లక్షల రూపాయల సి.సి రోడ్ల పనులను సర్పంచి జెల్లెల లక్ష్మమ్మ పెంటయ్యలతో కలిసి ఎం.పి.టీ.సి వనం హర్షిణిచంద్రశేఖర్ సోమ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నిధుల ద్వారా ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల అంజిరెడ్డి, కూనూరు కృష్ణ, బాతుక వెంకన్న, అంతటి సత్తయ్య, గురజాల మహేష్‌రెడ్డి, తిరుపాల ఐలయ్య, గోపగోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం చదువుకు అడ్డుకాదు

రామన్నపేట, అక్టోబరు9 ప్రభాతవార్త

పేదరికం చదువుకు అడ్డుకాదని మరోసారి రజని నిరూపించిందని హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ఉద్యోగోరం రాష్ట్ర మైనార్టీసెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ తెలిపారు. పట్టణానికి చెందిన నిరుపేద అమ్మాయి దాసరి రజని డిగ్రీ పూర్తిచేసి పట్టుదలతో కానిస్టేబుల్ పోస్టుకు అర్హత సాధించిన సందర్భంగా చాంద్ ఆమెను సోమవారం శాలువాతో సన్మాని ంచి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద అమ్మాయి రజని పదేళ్ళక్రితమే ఆమె తండ్రిని కోల్పోయి తల్లికి చేదోడువాదోడుగా ఉంటూ వస్తుందని తన తల్లికి నలుగురు కుమార్తెలలో మూడవ కుమార్తె అయిన రజని ఇంకా డిపార్ట్‌మెంట్లో ఉన్నత స్థాయి పదవులను దక్కించుకుంటుందని చాంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బెడిద లింగస్వామి, పెండెం రవి, గుండ్లపల్లి బాలయ్య, ఎం.డి లతీఫ్, మాండ్ర రాంచంద్రం, ఆళ్ళ బాలకృష్ణ, ఎం.డియాకూబ్, ఎస్.శ్రీనివాస్, దండిగ నరసింహ పాల్గొన్నారు.






# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలి

కేతేపల్లి, అక్టోబర్09, ప్రభాతవార్త:

వరి కోతలు మొదలైనందున ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరవాలని టిపిసిసి కిసాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వల్ల మెట్ట ప్రాంతాల్లో బోర్ల కింద వేసిన వరి పంట పది రోజుల ముందుగానే కోతకు వచ్చినందున రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని కోరారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వలన తాలు తరుగు పేరు చెప్పి తక్కువ దరకు మిల్లర్లు అడుగుతున్నారు. మిల్లర్లు చెప్పిన తక్కువ ధరకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకొని వరి ధాన్యం కేంద్రాలను తెరవాలని కోరుతున్నారు.

# చిరుమర్తి గెలుపుకోసం ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి ప్రజాసేవలో ముందడుగు వేయాలని కోరుతూ ఆయన కుమారుడు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ దక్షిణ కాశిగా ప్రసిద్ధి గాంచిన శ్రీశైల ం దేవస్థానంలో మల్లికార్జున్ స్వామికి ప్రత్యేక అభిషేకములు నిర్వహించి పూజలు చేశారు.స్వామి వారి కృపతో కేసీఆర్ అడుగుజాడల్లో ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్న తన తండ్రి పూర్తి మేజార్టీతో గెలుస్తారనే ధీమా వ్యక్తం చేశారు.

# కోమటిరెడ్డిని కలిసిన జిల్లా నాయకులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ స్రీనింగ్ కమిటి సమావేశాలకు హజరైన పార్టీ స్టార్ క్యాంపెయనర్ భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య మరియు జిల్లా ముఖ్య నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.కోమటిరెడ్డిని కలిసిన వారిలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, అంబర్‌పేట వార్డు కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్ గౌడ్,విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పథకాలు మీవే... ఎంపిక మీదే... ఇక ఈ సమావేశాలు ఎందుకు...?

- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

- కనీస సమాచారం ఇవ్వటంలేదంటు అధికారులను నిలదీసిన సర్పంచులు,ఎంపిటిసిలు

గరిడేపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త : ప్రజాప్రతినిధులంటే లెక్కలేదా.....ప్రభుత్వ పథకాల అమలుపై కనీస సమాచారం ఇవ్వటంలేదు... పథకాలు మీవే....ఎంపిక మీదే... ఇక ఈ సమావేశాలు ఎందుకు ... మేం ఎందుకు...? అంటు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఆవేశం..ఆగ్రహం, నిరసన అంతా గరిడేపల్లి మండల సర్వసభ్య సమావేశంలో సోమవారం చోటుచేసుకుంది. చాలాకాలం తర్వాత మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. ప్రతిపక్ష పార్టీలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలకు ఒక్కసారిగా కోపం వచ్చింది. మండలంలో ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిసిబంధు, దళితబంధు, గృహలక్ష్మి పథకాలతీరు వాటిలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై అసహనం వ్యక్తం చేశారు. ఈపథకాలకు లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు. నియమ నిబంధనలు ఏమిటి అసలు ఎప్పుడు ఎంపిక చేశారు, ఎలా చేశారో కనీసం మాకు సమాచారం కూడా లేదని అలాంటప్పుడు మేం సర్పంచు లుగా, ఎంపిటిసిలుగా ఉండి ఏం లాభమని, ఈసర్వ సభ్య సమావేశాలు ఇంత హంగా మా ఎవరికోసమని, ఎందుకని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రజలు అడిగిన దానికి కనీసం సమాధానం చెప్పలేక పోతున్నామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వాళ్ళ వాళ్ళే చూసుకుంటు చేసుకుంటు పోతే ఇక మేం ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిక ఎలా చేశారో సమావేశంలో వివరించాలని వారు డిమాండ్ చేశారు. రాయినిగూడెం, గానుగబండ ఎంపిటిసిలు బాల్దూరి సందీప్, పరమేష్, అప్పన్నపేట సర్పంచు ఎడవెల్లి చంద్రారెడ్డి, స్వరూపలు పలు విషయాలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు, అధికారపార్టీ నాయకులు చెప్పినట్లే అధికారులు వింటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశంలో దళితబంధు,బిసిబంధు, గృహలక్ష్మి పథకాలకు సంబంధించిన వివరాలను ఎజెండాలో ఎందుకు పెట్టలేదని వారు ప్రశ్నించారు. దీనిపై ఎంపిడివో వనజ సమాధానమిస్తు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల సూచనల మేరకే తాము నడుచుకుంటున్నామని ఆమె తెలిపారు. 24గంటల కరెంటు, రుణమాఫి, మధ్యాహ్న భోజనం, 2విడుత గొర్రెల పంపిణీపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. వ్యవసాయానికి, గ్రామాలకు వేరువేరుగా ఫీడర్లను ఏర్పాటు చేయాలని ఎంపిటిసి బాల్దూరి సందీప్ మండల ట్రాన్స్‌కో ఏఇ నగేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీలవెంకటరమణారెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ ప్రజల ఆదరణ వెలకట్టలేనిది

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి, ప్రభాతవార్త : దేవరకొండ నియోజకవర్గ ప్రజల ఆదరణ, అభిమానాలు వెలకట్టలేనివని దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలం ఘడియ గౌరారం గ్రామంలో సోమవారం మోర్స్ నుండి నెల్వలపల్లి ఎక్స్ రోడ్డు వరకు బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ .. మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు 11 నెలల్లో పీ.ఏ.పల్లి నుండి మొదలై గడియ గౌరారం గ్రామంలో ముగిసిందన్నారు. గ్రామాల్లో ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఊరేగింపులు, పండుగ వాతావరణాన్ని నెలకొల్పి కోలాటాలతో అన్నదాన కార్యక్రమాలతో ఆదరించారన్నారు. గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేసి మండల అధికారుల ద్వారా మా దృష్టికి వచ్చిన పనులను చేయడం జరిగిందన్నారు. బడ్జెట్ ద్వారా నిర్వహించామన్నారు. సీసీ రోడ్లు, లింక్ రోడ్లు, బీటీ రెన్యూవల్స్, నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో నిర్వహించడం జరిగిందన్నారు. నాలుగు, ఐదు సంవత్సరాలలోనే బీఆర్ఎస్ అధికారంలో ఈ రెండు నెలల్లోనే ఎస్‌డీఎఫ్ నిధుల కింద రూ.136 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. 2014 -2023 వరకు దేవరకొండ నియోజకవర్గంలో రూ.3512 కోట్ల 50లక్షల 94వేల అభివృద్ధి, సంక్షేమ పథకాలు కింద ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.6,340 కోట్లు డిండి ప్రాజెక్టు పనులకు, రూ.600ల కోట్లు లిఫ్ట్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలుగా మా వెన్నంటి ఉంటూ పార్టీ బలోపేతానికి సహకరించిన నియోజకవర్గ ప్రజలకు, జడ్పీటీసీలకు, ఎంపీటీసీలకు, సర్పంచ్, ప్రతి ఒక్క కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ఇంకా జరగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు, వర్కాల సర్పంచ్ రవి, నెల్వలపల్లి సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రాటకొండ నరేంద్రప్రసాద్, యం.అండేకార్ అశోక్, దండేటికార్ ప్రసాద్, కాసాని రాజవర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ అశోక్, ముస్లీం మైనార్టీ లీడర్ ఖాలేద్, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే

## గృహలక్ష్మి ప్రొసీడింగ్‌ల పంపిణి

## పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

మర్రిగూడ,9అక్టోబర్, ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపక్షాల మాయమాటలకు ప్రజలు మోసపోవద్దని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిపిన సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. కరోనా సమయంలో విపత్కరపరిస్థితుల్లో సైతం సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు.ఉప ఎన్నికల తరువాత వందల కోట్ల నిధులతో అభివృద్ధి పలు పనులు చేపట్టామని అన్నారు. గులాబి జెండాతోనే అభివృద్ధి సాధ్యం అని మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరిన్ని నిధులు తెచ్చి మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ అని ,ప్రతి ఒక్కరికీ ఇంటిని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విడతలవారిగా అర్హులందరికీ ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.గత పాలకులవల్ల మునుగోడు నియోజవర్గం వెనుకబాటుకు గురైందని ,బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.అనంతరం మండలంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండలంలోని శివన్నగూడెం-అంతంపేట వరకు బిటి రోడ్డుకు



కోటి 36లక్షలతో, లెంకలపల్లి -నెర్మట బ్రిడ్జి నిర్మాణానికి కోటి 65లక్షలతో, కోటి 5లక్షలతో లెంకలపల్లి-కమ్మగూడెం బిటిరోడ్డు,వట్టిపల్లి-బల్లపల్లి వరకు బిటిరోడ్డు కోటి 35లక్షలు ,మర్రిగూడ హైస్కూల్ ప్రహరీగోడనిర్మాణానికి 5లక్షలు,ఎస్టీ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి 5లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు మెండు మోహన్‌రెడ్డి ,ఏడుదొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి,.జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి, సర్పంచులు నల్ల యాదయ్య, కల్లు స్వాతినవీన్‌రెడ్డి, పాక నగేష్, రైతుబంధు సమితి కన్వీనర్లుబచ్చుల రామకృష్ణ, ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి,మార్కెట్ కమిటి మాజి చైర్మన్ దంటు జగదీశ్వర్, ఎంపిడివోలు వెంకటేశ్వర్‌రావు, శేషుకుమార్,దళితబంధు డైరెక్టర్ లపంగి నర్సింహ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్‌గౌడ్,మహ్మద్ అబ్దుల్ రజాక్,శివయాదవ్, గంట కృష్ణసాగర్,పందుల కృష్ణగౌడ్ , యాదగిరి, కొంపెల్లి నాగరాజుగౌడ్,రేసుకుంట్ల నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలం, బలగం : ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9 : బీఆర్ఎస్ పార్టీకి నాయకులు, కార్యకర్తలే బలం, బలగమని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. సోమవారం హాలియాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇంటింటికి జెండా పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం హాలియా మున్సిపాలిటీలో 4 కోట్లతో నూతనంగా నిర్మించబోతున్న గిరిజన బంజారా భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత 10 ఏళ్లుగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జనరంజక పాలన అందించారి, దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పార్టీ జెండా, కండువాను మండల గ్రామ శాఖ నాయకులు అందజేసినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, పిడిగం నాగయ్య, కూరాకుల వెంకటేశ్వర్లు, బిక్షానాయక్, సాదం సంపత్‌కుమార్, సత్యనారాయణరెడ్డి, చేగొండి కృష్ణాయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

గుండాల ప్రభాతవార్త: అక్టోబర్ 11,12 తేదీలలో మోత్కూరు, గుండాల, అడ్డగూడురు, ఆత్మకూరు మండలాల సిపిఎం ప్రాంతీయ రాజకీయ శిక్షణా తరగతులు మోత్కూర్‌లో నిర్వహిస్తున్నామని సిపిఎం పార్టీ గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు తెలిపారు. సోమవారం ఆయన గుండాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఈ తరగతులకు ముఖ్య అతిథిలుగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి యండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం హాజరవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలు, పరిపాలన వైఫల్యాలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగదల, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలపై చర్చిస్తారు. తాజా రాజకీయ పరిస్థితులను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడంతో పాటు పార్టీ శ్రేణులను ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ క్లాసులు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రస్తుత రాజ కీయ పరిస్థితులో ప్రాధాన్యత కలిగిన ఈ క్లాసులకు మండల పరిధిలోని వివిధ గ్రామాల కార్యకర్తలు, సభ్యులందరూ పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు.

# గడప గడపకు బిజెపి

## మార్పుకోసం మాధగాని

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్

తిప్పర్తి, అక్టోబర్09, ప్రభాతవార్త: గడప గడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ఓటర్లను కలిసి బిజెపి చేపట్టిన సంక్షేమ పథకాలు ఓటర్లకు తెలిపారు. ఈ సందర్భంగా మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నల్లగొండ అభివృద్ధిలో వెనుకబడ్డ మాట వాస్తవం కాదా దీనికి మన నియోజకవర్గ నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిదులే కారణం అన్నది జగమెరిగిన సత్యం అని అన్నారు. నల్లగొండలో ఎంతో మంది విద్యా వంతులు మేధావులు ఉన్నప్పటికి దశాబ్దాలుగా గతంలో ఎన్నికైన ఎమ్మెల్యేలు ప్రస్తుత ఎమ్మెల్యేలతో సహా అందరూ కూడా స్థానికేతరులే. అదేవిధంగా కాంట్రాక్ట కుటుంబాల నుండి వచ్చిన నాయకులు డబ్బులతో రాజకీయాలు వ్యాపారం చేస్తూ నల్లగొండ బిడ్డలను సవితి బిడ్డలా చూస్తూ మన పైన గత కొన్ని సంవత్సరాలుగా పెత్తనం చెలాయిస్తూ వారి స్వార్థం కోసం రాజకీయ ప్రయోజనాల కోసం నట్టేట ముంచి కోట్లకు పడగలెత్తి డబ్బులు మదంతో



నియోజకవర్గ ప్రజల మంచి తనాన్ని చేతగానితనంగా చూస్తూ అంగట్లో పశువుల ఓట్లను కొనగలం అనే అహంకారంతో మదంతో విర్రవిగుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కోటప్ప ముత్తడిపై ఆందోళన చేసి మన ఎమ్మెల్యే ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదని అన్నారు. దాదాపు 12 సంవత్సరాలక్రితం ప్రారంభమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం ఇప్పటికే పూర్తి చేయలేకపోవడం ప్రస్తుత మరియు మాజీ ఎమ్మెల్యేల చేతకానితనానికి నిదర్శనమని అన్నారు. ఆచరణకు సాధ్యం కాని కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలకు మనంమోసపోతే గోసపడతామని అన్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా

### జెడ్పి ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి

తిప్పర్తి, అక్టోబర్09, ప్రభాతవార్త: తిప్పర్తి మండల కేంద్రంలోని సోమవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి క్యాన్సర్‌తో నూకల చంద్రకళ అనే మహిళా బాధపడుతుండడంతో ఆమెను పరామర్శించారు. ఆర్థిక ఇబ్బందులు ఉండ డంతో ఆ కుటుంబానికి చికిత్స కోసం తక్షణమే రూ. 20వేలు అందజేశారు. అదేవిధంగా గ్రామంలో నూకల నాగరాజు ఇటీవల కడుపునొప్పితో ఆపరేషన్ చేయించుకోవడంతో స్థానిక నాయకుల ద్వారా తెలుసుకొని ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విదంగా తిప్పర్తి గ్రామానికి చెందిన పల్లె రమేష్ కుమారునికి అనారోగ్యంగా



హాస్పిటల్‌లో ఉండడంతో రూ. 10వేలు చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌రమేష్, మాజీ సర్పంచ్ జాకటి మోష, కందుల లక్ష్మయ్య, గుండా సత్యనారాయణ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుండెబోయిన సైదులు, గుండెబోయిన నాగరాజు, రామచంద్రు, కిన్నెర అంజయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గులాబీ జెండాతో తెలంగాణ ప్రజలు జీవితాల్లో వెలుగులు

### -బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వలసలు

### -దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ప్రభాతవార్త: గులాబీ జెండాతో తెలంగాణ ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపుతుందని దేవరకొండ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 40 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే రవీంద్ర గులాబీ కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, నాగవరం నరేందర్‌రావు, నాగవరం వెంకటేశ్వర్ రావు, మునుకుంట్ల వెంకట్‌రెడ్డి, రాజు రావు, బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వంతోటే అభివృద్ధి సాధ్యం

### -కంకణాల ప్రవీణ్‌వెంకట్‌రెడ్డి

చింతపల్లి, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వం కేసిఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా కంకణాల ప్రవీణ్‌వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం చింతపల్లి మండలం ధైర్యపురం తండా గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ ఆడపడుచులకు ఒక ఇంటి పెద్దగా, పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసిఆర్ బతుకమ్మ చీరలను కానుకగా ఇస్తున్నారని తెలిపారు. బతుకమ్మ చీరలు ఆడబిడ్డలకు పండగ కానుకగా ఇస్తూ అటు నేతన్నలకు, బాసటగా



నిలిచారని అన్నారు. గత ప్రభుత్వాలకు, కేసిఆర్ పాలనకు తేడా చూడాలని, గతంలో కరెంటు లేక ఇబ్బందులు పడేదని, ఇప్పుడు వద్దన్నా కరెంటు వస్తుందని తెలిపారు. రైతులు వ్యవసాయం చేయాలని పెట్టుబడికి రెండు దఫాలుగా ఎకరానికి రూ.10వేలు రైతు బంధు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు. ఆసరా పెన్షన్‌లతో వృద్ధులకు, దివ్యాంగులకు ఆత్మగౌరవం పెరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ధైర్య పూరి తాండ సర్పంచ్ బాల్‌సింగ్, వర్కాల సర్పంచ్ రవి, నట్వ గిరిధర్, పులిరాజు గౌడ్, ప్రసాద్, ఉపసర్పంచ్ నక్కనమోని ప్రేమలత, పర మేష్, బీఆర్ఎస్ నాయకులు అండెకార్ అశోక్, బాదేపల్లి నిరంజన్‌గౌడ్, సిమర్ల శ్రీనుయాదవ్, వార్డు సభ్యులు ఆలంపల్లి శ్రీను, నక్కనమోని శ్రీను, కార్యదర్శి బాలుయాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.




# మాదిగల విశ్వరూపం పాదయాత్ర కరపత్రవిష్కరణ

చింతపల్లి, ప్రభాతవార్త :



చింతపల్లి మండలం మాల్ పట్టణంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ అంకూరి నాగరాజు మాదిగ అధ్యక్షతన వెంకటేశ్వర జూనియర్ కాలేజ్, భారతి జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగల విశ్వరూపం పాదయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. అలంపూర్ నుండి హైద్రాబాద్‌కు మందకృష్ణ మాదిగ చేపట్టిన విశ్వరూప మహాయాత్ర విజయవంతం చేయాలని విద్యార్థిని, విద్యార్థులు పాదయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పిఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పోతం సహదేవుడు, చింతపల్లి మండల ఇంచార్జ్ సందే ఏసు, దేవరకొండ మండల ఇంచార్జ్ మారేపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రావడంతో భోజన కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా

దేవరకొండ ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ వచ్చినందున మధ్యాహ్నం భోజన కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. పెండింగ్‌లో ఉన్నటువంటి బిల్లులు జీతాలు విడత చేయాలని గత 20 రోజులుగా సమ్మె చేయడం జరిగింది. అయితే ఈ సమ్మెను దేవరకొండ మండల విద్యాధికారి మాత్య నాయక్ సమ్మె విరమణ చేయడం జరిగింది. సకాలంలో బిల్లులు జీతాలు ఇస్తామని చెప్పారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. ఉదయం పూట అల్పాహారము కనీస వేతనాలు అమలు చేయాలని, లేని పక్షంలో అల్పాహారం బంద్ చేయడం జరుగుతుందని, మరో సమ్మె కూడా వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జూలూరి వెంకట రాములు, సంఘ జిల్లా అధ్యక్షురాలు జంపుల జంగమ్మ, మండల కార్యదర్శి హలో మౌని మల్లయ్య, ధనలక్ష్మి, పున్న యూన్నీ, అండాలు, వెంకటమ్మ, పద్మ, శోభారాణి, అలివేలు భాగ్యమ్మ, ముత్యాలమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నందికొండ నూతన మున్సిపల్ కమీషనర్‌గా ప్రభాకర్‌రెడ్డి

నాగార్జునసాగర్, అక్టోబర్09, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ కమీషనర్‌గా ప్రభాకర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో డిటిసిపిలో సూపరి ంటెండెంట్‌గా చేసి పదోన్నతిపై నందికొండకు కమీషనర్‌గా వచ్చారు. నూతనంగా వచ్చిన కమీషనర్‌కు మున్సిపల్ చైర్మన్ సలహాదారు అనూష శరత్‌రెడ్డి, స్థానిక కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.



# సాగర్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే

త్రిపురారం,9అక్టోబర్, ప్రభాతవార్త:
కార్యకర్తలు,నాయకులు,అభిమానుల కృషి పట్టుదల అకుంఠిత దీక్షతో రాబోయే రెండు నెలల్లో కష్టపడి పనిచేస్తే సాగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాఎగరడం ఖాయం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్పీటిసి ధనావత్ భారతిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో నాగార్జున సాగర్ నియోజకవర్గ అభివృద్ధి అధికార బిఆర్ఎస్ పార్టీ వల్ల అదోగతి పాలైందని , తిరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు పార్టీ శ్రేణులందరూ విజయభేరిలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలతో వివిధ స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కొరకు ప్రతిపాదించిన ఈ పథకాలపై ప్రతి ఇంటిలో చర్చ జరగాలని ,పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు నాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు. మండల వ్యాప్త ప్రచారం కొరకు ప్రత్యేక



కార్యాచరణ రూపొందించుకుని అమలు పరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాస్కర్ నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉన్నం చిన్న వీరయ్య

నిడమనూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త
మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఉన్నం చిన్న వీరయ్య సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జానారెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ఉన్నం చిన్నవీరయ్య పార్టీలో చేరడంతో మండలంలో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. దేశాన్ని అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీమ్‌లను అధికారంలోకి రాగానే ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని, దేశాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ప్రధాని మోదీ, సీఎం కెసిఆర్ పరిపాలనలో ఘోరంగా విఫలమై దేశాన్ని, రాష్ట్రాన్ని అప్పులకూలంగా



మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్ రాహుల్‌రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వెంకటరమణ, ఎంపిటిసి రాణి రమేష్, టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి, వార్డు మెంబర్ శంకర్, ఉపసర్పంచ్ దాస్, జిల్లా యువజన నాయకులు మేరెడ్డి కృష్ణ వివేక్, షేక్ ఖలీల్, ఏసు పుల్లయ్య, ముంగి శివమారయ్య, కొండ శ్రీనివాస్‌రెడ్డి, యువజన నాయకులు చేకూరి వంశీ చరణ్, రషీద్, దిలీప్, గౌతమ్, కోళ్ల శ్యామ్, శివ, నౌశిక్, బన్నీ, పవన్ తదితరులు పాల్గొన్నారు

## ఖాతాదారులు భీమాపాలసీలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



ఖాతాదారులు పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కల్పిస్తున్న బిజెపిపి, పీఎంజేజేబీవై, బీఎంఎస్‌బీవై భీమా పాలసీలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు ఛైర్మన్ కర్నాటి బాలసుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందిన పోచంపల్లి బ్యాంకు సేవింగ్ ఖాతారుడు అయిన చిటుకుల అంబదాసుకు పీఎంజేజబీవై భీమా పాలసీ ద్వారా మంజూరు అయిన రూ.2లక్షల చెక్కును కుటుంబసభ్యులను అందజేశారు. కార్పోరేట్ బ్యాంకుల తరహాలో నిబంధనలు పాటిస్తూ ఖాతాదారులకు సేవలందిస్తున్న పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, హయత్‌నగర్ రెండు బ్రాంచీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సీత శ్రీనివాస్, పోచంపల్లి బ్రాంచ్ మేనేజర్లు రచ్చ శ్రీనివాస్, తూర్పు చంద్రశేఖర్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:
పోచంపల్లి పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్ తెలిపారు. హైదరాబాదుకు చెందిన మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్య సిబ్బందిచే వివిధ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోచంపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చైర్మన్ భార్గవ్ అధ్వర్యంలో 50మంది మహిళలు బిఆర్ఎస్‌లో చేరిక

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పట్టణంలోని 36వ వార్డు సుందర్‌నగర్‌కు చెందిన నిర్మలాదేవి , వట్టేపు సునీతలతో కలిసి సుమారు 50మంది మహిళలు మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు చేయూతనివ్వండి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షుడు చింతకింద కిరణ్ అన్నారు. ఈ సందర్భంగా పోచంపల్లి పరిధిలోని కెనరా బ్యాంకు, ఎస్‌బిఐ బ్యాంకు, ఏపీజివిపి బ్యాంకు మేనేజర్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి



యువజన నాయకులు గుండు ప్రవీణ్, సిద్దుల ప్రభాకర్, కైరం కొండ సాగర్, జోగు లక్ష్మీనారాయణ, బాలిని విగ్నేష్, బాలిని ధనంజి, బత్తుల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## బతుకమ్మ చీరల పంపిణి

త్రిపురారం,9అక్టోబర్, ప్రభాతవార్త:
మండలంలోని బెజ్జికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపిపి అనుముల పాండమ్మ , జెడ్పీటిసి ధనావత్ భారతి ,స్థానిక సర్పంచ్ గజ్జెల కోటిరెడ్డితో కలిసి సోమవారం బతుకమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద



మహిళలకు దసరా కానుకగా అందించే బతుకమ్మ చీరలను అర్హులైన మహిళలందరికీ పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ బాస్కర్ నాయక్,ఉప సర్పంచ్ బాల్తి రేణుక, వార్డు సభ్యులు కోదాటి నరసయ్య, రాములు,సైదులు, రోజా ,పాక్స్ డైరెక్టర్ మెరుగు నాగేందర్, బిల్ కలెక్టర్ వస్కుల రాజు ,తదితరులు పాల్గొన్నారు.

## పోలీంగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం,9అక్టోబర్, ప్రభాతవార్త:
ఎన్నికల కమీషన్ రాష్ట్ర సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లలో అధికారులు వేగంపెంచారు. ఇందులో భాగంగానే సోమవారం మండలం లోని కంపాలపల్లి ,కొణతాలపల్లి ,కంప సాగర్ ,దుగ్గేపల్లి ,బృందా



వనపురం ,కామరెడ్డిగూడెం తదితర పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమీక్షించారు. ఆమె వెంట ఎంఆర్ఐ గుండెబోయిన సైదులుయాదవ్, బిఎల్వోలు, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ కాశయ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి జానారెడ్డి

నిడమనూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త
మాజీ మంత్రి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో డాక్టర్ కాశయ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట మాజీ ఉపసర్పంచ్ ఓర్సు లింగయ్య, మేరెడ్డి వివేకరెడ్డి,



బొజ్జ పుల్లయ్య, కోలా శ్యామ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నర్సింగ్ విజయ్‌కుమార్‌గౌడ్ నియామకం

నిడమనూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త
నిడమనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నర్సింగ్ విజయ్‌కుమార్‌గౌడ్‌ను రెండవసారి నియమించి నియామక పత్రాన్ని సోమవారం మాజీ సీఎల్పీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, పగడాల నాగరాజు యాదవ్, ఐతగోని మధు, నర్సింగ్ సైదులు, నర్సింగ్ రవి, ముడి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ బైక్ ర్యాలీకి తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు

*పెన్‌పహాడ్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:*

పార్టీ జాతీయ అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టుకు నిరసనగా జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన బైక్ ర్యాలీకి మండలంలోని వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు శెట్టిపల్లి సైదులు, రాయిరాల వంశీ ఆద్వర్యంలో బారీ ఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మీద వైసీపీ ప్రభుత్వం అక్రమంగా కేసుపెట్టి 31 రోజులుగా రకరకాల కేసులతో కొంతమంది పెద్ద తలకాయలు అండ చూసుకొని బయటకు రాకుండా ప్రయత్నం చేస్తున్నారని అందుకు నిరసనగా పెన్‌పహాడ్ మండలం తెలుగుదేశం పార్టీ తరపున నిరసన చేయడం కోసం సూర్యాపేటకు



తరలివెల్లడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి వంశీ, ఉపాధ్యక్షులు షేక్ అలీసాబ్, తెలుగు యువత, మండల కార్యదర్వి ఇంజమూరి శ్రీనివాస్, వాస రామస్వామి, ఉప్పల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసింది

*మునగాల, అక్టోబర్ 9, ప్రభాతవార్త:*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని కేసీఆర్ ప్రభుత్వం సహకారం చేసిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఎల్క బిందు నరేందర్‌రెడ్డి అద్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 60 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన పార్టీలు చేయని గ్రామ అభివృద్ధి పదేండ్ల కేసీఆర్ పాలనలో సాధ్యమైందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల నిదులతో పనులు చేపట్టిందని స్థానిక గ్రామపంచాయితీల పరిపాలనలో సమూల మార్పులు చేస్తూ ప్రజలకు అధికంగా వికేద్రీకరణ చేసిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



ఎల్క బిందు, జెడ్‌పీటీసీ నల్లపాటి ప్రమీల, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, చంద్రయ్య, సీతారాములు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శతకోటి నామ జపం

*రాజాపేట ప్రభాతవార్త:*



భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీకృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమం గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉప్పల స్వప్న, బిర్రు భాగ్యలక్ష్మి, జగదాంబ, కూనూరు బిక్షపతి, బిర్రు శ్రీనివాసులు, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందం, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్ధప్రసాదాలను అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు.

# బొందుగులలో బీర్ల ఫౌండేషన్ సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఇటీవల మరణించిన గొల్లూరి నరసింహ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 50 కిలోల సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగోని బాలయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కోట్టోజు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ్‌కృష్ణ, జిల్లా నాయకులు బుపతి, యాదగిరి పాల్గొన్నారు.

# పేదలకు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

*సూర్యాపేట అక్టోబర్ 10 ప్రభాతవార్త;*



బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు రామగిరి నగేష్,చివ్వేంల పేదలకు ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ ఒక్కడు మాత్రమేనని బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు రామగిరి నగేష్ అన్నారు.ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరి వైద్యం చేయించుకున్న అనంతరం ఆమెకు మంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల సీఎం రిలీఫ్ ఫండ్ రూ.41 వేల రూపాయల చెక్కును ఆమె ఇంటికి వెళ్లి సోమవారం అందజేసి ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలను అన్ని కుటుంబాల వారికి చేర్చిన ఒకే ఒక్క సీఎం కేసీఆర్ మాత్రమేనని అన్నారు. నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరి మేలు కోసం పని చేసిన వ్యక్తి మంత్రి జగదీష్ రెడ్డి ఒక్కడేనని కొనియాడారు.

# రాజాపేట మండలంలో బీఆర్ఎస్ బూత్ కమిటీల ఏర్పాటు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం గ్రామ గ్రామాన బూత్ కమిటీల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా పుట్టగూడెం, కొండారెడ్డి చెరువు, పాముకుంట, మొల్లగూడెం, సింగారం, జాల, కుర్రారం, బూరుగుపల్లిలో బూతు కమిటీలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యనాయకులు మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఉమ్మడి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు సందిల భాస్కర్ గౌడ్, విద్యార్ధి విభాగ అధ్యక్షుడు పల్లె సంతోష్ గౌడ్, ఆడెపు శ్రీశైలం, సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, గౌటే లక్ష్మణ్, ఎర్రగోగుల జశ్వంత్, గంధమల్ల సురేష్, ఎర్రగోగుల రాజు, కోయ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

## గ్రామీణ వ్యవసాయ స్థితిగతులపై అవగాహన

*పెన్‌పహాడ్, అక్టోబర్ 9, ప్రభాతవార్త:*



గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవసాయ స్థితిగతులపై కేవికే శాస్త్రవేత్త బి. లవకుమార్ సోమవారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యార్థినీలు గ్రామస్తులతో సంభావించి వారి సమస్యల గురించి తెలుసుకొని వాటి పరిష్కరించడానికి గ్రామపటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ డయాగ్రమ్, పై చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త, ఎ. కిరణ్, రైతులు మోహన్‌రావు, రంగినేని వనమ్మా, రంగినేని లక్ష్మీకాంతారావు, నారాయణ రామచంద్రరెడ్డి, సైదులు, సోమయ్యా, మల్లయ్యా, సతీస్, శ్రీనివాస్, నాగరాజు, ఓరియంటల్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినీలు రసజ్జరెడ్డి, నిఖితారెడ్డి, నందిని రేణుక, సాద్వికి పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ను ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు

*ప్రభాతవార్త సూర్యాపేట*



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బకాయిపడ్డ బిల్లులు చెల్లించాలన్నారు. నెలకు రూ.3 వేల వేతనం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించి నేటికీ అమలు చేయలేదన్నారు. గత రెండు దశాబ్దాలుగా నెలకు రూ.వెయ్యి గౌరవవేతనం చెల్లిస్తే ఏ మూలకు సరిపోతుందన్నారు. పేద విద్యార్థుల సంక్షేమానికి భోజన పథక కార్మికులు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. వంటగదులు నిర్మించాలని భోజనం తయారుచేసే పరిసరాలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో భోజన కార్మిక సంఘం నాయకులు యాక లక్ష్మి, కృష్ణ, యాకూబ్, సైదులు, మల్లెల వెంకన్న, నాగమ్మ, మణెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం

*ప్రభాతవార్త సూర్యాపేట*

1976-78 విద్యాసంవత్సరంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో ఇంటర్మీడియెట్ బైపిసి తెలుగు మీడియం పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం కళాశాలలో నిర్వహించారు. 45 సంవత్సరాల తరువాత పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలుసుకొని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. సామాజికవెత్త జాతీయ విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమేష్ సమన్వయకర్తగా కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత కలెక్టర్ వెంకట్‌రెడ్డి, విశ్రాంత ఉప విద్యాధికారి సత్యనారాయణ, ఎల్లారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకరాచారి, శారద, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని గొల్లపెల్లిలో సడిపి నిధులు రూ.12 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గూడూరు శివశాంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. మండలంలోని అక్కంపెల్లిలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను, రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నర్సింహ ప్రారంభించారు. మండలంలోని జంగారెడ్డిపల్లెలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ ప్రారంభించారు. జంగారెడ్డిపల్లెలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కాలేదని, గ్రామంలోని ప్రజలకు సమాచారం ఇవ్వకుండా, అధికారుల అనుమతి లేకుండా సర్పంచ్ ఏకపక్ష నిర్ణయంతో నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభిస్తున్నారని, అదే గ్రామానికి



చెందిన శివరాత్రి వెంకటేష్ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సురకంటి వెంకట్ రెడ్డి, కల్కురి నర్సింహ, దేశిరెడ్డి వీరారెడ్డి, మందడి ఎల్లారెడ్డి, బద్దం అపర్ణ, శీను, శివరాత్రి నర్సింహ, ఆలకుంట్ల పద్మ, పాండురంగా రెడ్డి, బొంత నిర్మల, కార్యదర్శులు సుష్మిత, శృతి తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కోరారు. సోమవారం ఈ మేరకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని చేపట్టి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఆ కార్డులను పంపించారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ గతంలో తాలూకా కేంద్రంగా కొనసాగిన మోత్కూరు మండల పాలకుల వైఫల్యం వలన అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. అప్పుడు రామన్నపేట, ఇప్పుడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన మండలమంటే మోత్కూరు అని చెప్పారు. ఇక్కడ రెవెన్యూ డివిజన్ లేకపోవడం వల్ల వివిధ పనులపై జిల్లా కేంద్రమైన యాదాద్రి భువనగిరి వెళ్లాలంటే 42కి.మీ వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి భువనగిరి ప్రజలు వెళ్తున్న క్రమంలో పనులు సకాలంలో పూర్తి కావడం లేదని తద్వారా ఒక్కొక్కరు 4,5రోజులు పని వృధా చేసుకొని వెళ్ళవలసి వస్తుందని దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్ష అనుసరించి రాష్ట్ర ప్రభుతనం కొత్త, మండలాలు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నందున బౌగోళికంగా అన్ని విధాలుగా ఉన్న మోత్కూరును రెవెన్యూ డివిజన్‌ను చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. తెలంగాణ మలిదశ



ఉద్యమానికి పరుడు పోసి ప్రాణాలర్పించిన కాసోజు శ్రీకాంతాచారి జన్మించిన సోంతమండలమన్నారు. మోత్కూరుతో పాటు, గుండాల, ఆత్మకూరు, అడ్డగూడురు, మోటకొండూరు, కొత్తగా ఏర్పాటు కానున్న అమ్మనబోలు, మత్యాద్రి, వేములకొండ మండలాలను కలుపుతూ చేస్తే ఆయా మండలాల ప్రజలకు మంచి సౌకర్యం ఉంటుందని తెలిపారు.

# అక్షర సమూహాన్ని అస్వాదిద్ధాం, విజ్ఞానం దిశగా పయనిద్ధాం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మండలంలోని పాలడుగు గ్రామంలో సోమవారం పౌర పఠనాలయంను జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..విద్యావేత్తగా ఉన్న నేను నా చిరకాల కోరికను మొదట్లో ప్రజాప్రతినిధిగా అయినా సందర్భంలోనే ఈ అక్షర నిలయ వేదికను నెలకొల్పాలనే సంకల్పాన్ని ఎంచుకున్నానని, ఇంతటితో కాకుండా తమ గ్రామ యువకులకు అవసరమైన పోటీ పరీక్షల పుస్తకాలు మరియు గ్రామ పెద్దలకు అవసరమైన చరిత్ర సంపుటాలు, ఇతిహాసాలు, శతకాలు మొదలగు అన్ని రకాల సామాగ్రిని దాతల సహకారంతో సమకూరుస్తానని తెలపడం జరిగింది. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ..ఎల్లవేళలా మా సహకారం పూర్తి స్థాయిలో అందిస్తానని ముఖ్యంగా యువకులు రోజువారి దిన చర్య మాదిరిగానే గ్రంథాలయ దర్శనం అలవాటు చేసుకోవాలని, మీకు అవసరమైన న్యూస్ పేపర్స్, పుస్తకాలను తాము అందిస్తూ, మరికొన్ని డిమాండ్ పుస్తకాలను మీ దగ్గరలోని శాఖల ద్వారా సమకురుస్తానని హామి ఇవ్వడం జరిగినది. ఈ




కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, వార్డు సభ్యులు ముప్పిడి నర్సింహ, ఎడ్ల వెన్నెల నర్సింహ, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, మిడిదొడ్డి పారిజాత మల్లేష్, బొడిగే మచ్చగిరి, కొంపెల్లి అంజయ్య, ఎండీ హబీబ్, ముక్కర్ల మహేష్, నిమ్మల సురేష్, పులుగం వెంకట్‌రెడ్డి, నరేష్, రవి, రాజు, ప్రశాంత్, నరేందర్, రాజేశ్వరి, కృష్ణ, అంజయ్య, సోమయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్ధులకు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:


తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో రాజాపేట మండలానికి చెందిన 15 మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన నేపథ్యంలో బీసీ సంక్షేమ సంఘం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కానిస్టేబుల్ అభ్యర్థులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఆయా సంఘాల నేతలు జూకంటి ప్రవీణ్‌కుమార్, ఇంజ మహేష్‌లు మాట్లాడుతూ.. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం ఎన్ని అటంకాలు సృష్టించిన ఈ ప్రాంతం నుండి సుమారుగా 15 మంది వరకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తీసుకున్న అసమర్ధ నిర్ణయాల వల్ల కానిస్టేబుల్ అభ్యర్థులు తీవ్ర గందరగోళానికి గురిచేశాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించి ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గడం చిన్న విషయం కాదన్నారు. విద్య ద్వారానే అందమైన జీవితం ఉంటుందని వారన్నారు. జీవితంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఈ ప్రాంతానికి మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకలు ఇంజ స్టీవెన్సన్, పట్నం రాజు, కానిస్టేబుల్ అభ్యర్థులు గుర్రాల కరుణాకర్, వారణాసి ఉపేందర్, పండుగ బాబు, సోనీ, పాతర్ల వెంకటేష్, ప్రకాష్ నాయక్, నరేష్, సంపత్, హనుమంతు నాయక్, కొండ రాజు, అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.






# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ


వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని సంగం గ్రామానికి చెందిన ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రి పాలు కావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరైన రూ.12,500 చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, జెల్ల నరేందర్, జి.సత్యనారాయణ, ఎం.శంకర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి మండల హై స్కూల్‌ల కాంప్లెక్స్ సమావేశం

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండలంలోని కాంప్లెక్స్ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాసాలమర్రి కాంప్లెక్స్ పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూడీఐఎస్సీ, ఎఫ్ఆర్ఎస్‌లపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, పీ.బాలమణి, బీ.సత్యం, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మధుప్రకాష్, బీ.శ్రీదేవి, డీ.శ్రీనివాస్, పీ.కవిత, సీఆర్‌పీలు భాస్కర్, శారద తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కిషోర్ మళ్ళీ గెలవాలని శ్రీశైలంలో ప్రత్యేక పూజలు

మోత్కూరు ప్రభాతవార్త:

తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మూడవసారి విజయం సాధించాలని శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, మాజీ ఎంపీటీసీ పనుగుల విష్ణుమూర్తి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బోటిక ధనంజయ్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు.



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తపాలా దినోత్సవం

## అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు ప్రభుత్వ పథకాలా... బిఆర్ఎస్ పార్టీ పథకాలా..అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు పాల్వాయి రమేష్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావులు ప్రశ్నించారు. నేరేడుచర్లలో సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకాలన్నీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు చేశారని, అధికారులతో సంబంధం లేకుండా పార్టీ నాయకులు ఎంపిక చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు



అక్రమాలకు పాల్పడుతూ తమ పార్టీ సభ్యులకే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిరుపేదలకు, సామాన్యులకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయం తెలిసి కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగనాగయ్య, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, నీల రామ్మూర్తి, పిచ్చిరెడ్డి, పాండునాయక్, జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 18వ వార్డులో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన రూ.5లక్షల ఎంపి నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి ఒక్క పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తారని తెలిపారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,



సీనియర్ నాయకులు శివారెడ్డి, జక్కుల మల్లయ్య, మల్లమ్మ, వల్లపుదాసు కృష్ణగౌడ్, వెంకటేశ్వర్లు, ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, చింతకాయల రాము, సుబ్బరాజు, ముక్కంటి, బంటు సైదులుగౌడ్, జింజిరాల సైదులు, కోల మట్టయ్య, తేజావత్ సైదానాయక్, పిల్లుట్ల మధు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వివాహిత మృతి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని మున్సిపాలిటి రహదారిలో నివాసం ఉంటున్న వివాహిత మహిళ సోమవారం ఉరి వేసుకొని మృతి చెందింది. ఎస్ఐ పరమేష్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మున్సిపాలిటీ సమీపంలో నివాసం ఉంటున్న ధీరావత్ శ్రీదేవి (33) ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి తలుపులు వేసుకొని లోపలి నుంచి గడియ పెట్టుకొని ఉరి వేసుకొని మృతి చెందింది. భర్త ధీరావత్ వీర్యానాయక్.ఇంటికి వచ్చే సరికి తలుపులు లోపలి నుండి గడియ పెట్టి ఉన్నది. ఎంత పిలిచినా పలకక పోవడంతో ఇంటి కిటికిలో నుంచి చూడగా ఉరి వేసుకొని ఉంది. దీంతో స్థానికుల సహాయంతో తలుపులు బలవంతంగా తెరిచి లోనికి వెళ్లారు. అప్పటికే మృతి చెందింది. ఆమె స్వయంగా రాసిన సూసైడ్ నోట్‌ను స్వాధీ నపరుచుకున్నట్లు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు కార్తీక్, సాత్విక్‌లు ఉన్నారు. పోస్ట్‌మార్టమ్ నిమిత్తం శ్రీదేవి మృతదేహాన్ని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించి భర్త వీర్యానాయక్



ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

మేళ్లచెరువు అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, నమక చమకములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, అన్న ప్రసాద వితరణ, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ వస్రా వెంకటరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, సీత, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఫర్నీచర్ దగ్ధం

మఠంపల్లి అక్టోబర్ 9 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలో ఫర్నీచర్ దగ్ధమైన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మండల నర్సింహారావు ఇంటిలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ అయి మంటలు చెలరేగడంతో ఇంటిలోని ఫ్రిజ్, కూలర్, టి.వి. ఫ్యాన్లు, బీరువాలోని నగదు దగ్ధమై రూ.లక్ష ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు.




## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా తపాలా దినోత్సవం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ తపాల్బా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోస్టాఫీస్‌లో అవిశ్రాంతంగా తమవిశిష్ట సేవలందిస్తున్న తపాలా అధికారులు గోపిరెడ్డి, వీరారెడ్డి, కె.అశ్విని, ఏ.శివ, ఏ. వినాయక్‌లను ఘనంగా సన్మానించారు. పోస్టాఫీస్ ద్వారా సమాజానికి ప్రభుత్వం ద్వారా అందే బీమా సౌకర్యాలు, ఇతర అన్ని సేవలను ప్రజలు వినియోగించుకోవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, బట్టు మధు, కందిబండ శ్రీనివాసరావు,సభ్యులు కర్రి సూర్యనారాయణరెడ్డి, ఎంజెఎఫ్ కట్ట శ్రీనివాసరెడ్డి, గుండా సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాసరావు, ఘంటా రంగారెడ్డి, ఎస్‌కె.యూసుఫ్, వల్లంశెట్ల రమేష్‌బాబు, పరమేష్, ఎలక సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్లేట్లతో విద్యార్థుల రాస్తారోకో

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన కార్మికులకు వెంటనే పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఖాళీ ప్లేట్లతో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు ఎప్పటికప్పుడు పరిష్కరించకపోవడం వలన విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రభుత్వమే గ్యాస్, కోడిగుడ్లు సరఫరా చేసి పెంచినవారి వేతనాలు తక్షణమే చెల్లించాలని కనీస వేతన చట్టం కింద వారికి వేతనాలు ఎప్పటికప్పుడు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రూ.1000 వేతనంతో పని చేస్తున్నారని, కేవలం రోజుకు 33రూపాయలతో కుటుంబం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు రేఖ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 9 ప్రభాతవార్త

నేరేడుచర్ల పట్టణంలోని పలు వార్డులలో ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన నిధుల నుండి 16 పనులకు గాను రూ.64 లక్షలు మంజూరు చేయడంతో సోమవారం ఉదయం సిసి రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొణతం చిన వెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, బైరెడ్డి జితేందర్‌రెడ్డిలు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, నాయకులు మచ్చ శ్రీను, ఒంటెద్దు ప్రభాకర్‌రెడ్డి, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, పోనుగోటి శ్రీనివాసరావు, రోషన్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

**తుంగతుర్తి 09 ప్రభాతవార్త**

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్-3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మార్గం సుగమమైందని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బి.ఆర్.అంబేద్కర్ అన్ని కులాలకు అన్ని వర్గాలకు సంబంధించిన మహానీయుడని కేవలం మాల మాదిగలకు పరిమితం కాదని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అట్టడుగు వర్గాలకు ప్రాణం పోసిందని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో అన్ని కులాలకు అన్ని వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. నేటి యువత 18 సంవత్సరాల వయసుకే ఓటు హక్కు వినియోగించుకోవడం విధానాన్ని కూడా రాజ్యాంగంలో పొందుపరిచిన విధానం వలన సాధ్యమైందని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలు ఒక మన దేశంలోనే కాక అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయంలో కూడా ఏనాడో నెలకొల్పారని అన్నారు. తూర్పుగూడెం గ్రామంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. గ్రామానికి అవసరమైన దేవాలయం గ్రామపంచాయతీ భవనాన్ని రాబోయే రోజుల్లో నిర్మించేందుకు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు దేశంలో ఏ రాష్ట్రం చేయని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు.



నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగురవేసి ప్రజలు తనను ఆశీర్వదించాలని అన్నారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 25 లక్షలతో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. నాలుగు లక్షల రూపాయల నిధులతో బతుకమ్మ ఘాట్, 5 లక్షల రూపాయలతో సిసి, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూలమ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యుగందర్‌రావు, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైసిపి మట్టపల్లి శ్రీశైలం యాదవ్, మార్కెట్ వైస్ చైర్మెన్ గోపాల్‌రెడ్డి, సాధన యూత్ క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్‌తో పాటు గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

**తుంగతుర్తి 09 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను రాజకీయాలకతీతంగా అర్హులైన పేదవారికి అందజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన దళిత బంధు, గృహలక్ష్మి పథకాలు కేవలం బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలకు అందిస్తున్నారని దీంతో పేద ప్రజలకు తీవ్ర నిరాశను ఎదుర్కొని ఆవేదన చెందుతున్నారని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లకు బిల్లులెత్తి ఇల్లు కట్టుకున్న వారికి అట్లానే ఎస్సీ కార్పోరేషన్ లోన్ తీసుకున్నటువంటి వారికి ఈ పథకాలను ఇస్తున్నారని దీనివల్ల ప్రజలు గమనించి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వ్యక్తిగత పథకాలు తప్పిస్తే ఈ ప్రాంత అభివృద్ధి గాని చేతలు ఏం లేవని ఇక్కడున్న రోడ్లే వారి అభివృద్ధిని తెలియజేస్తాయని అన్నారు. ఎన్నికల ముందు వంద పడకల ఆసుపత్రి అట్లాగే కొన్ని కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో



డిగ్రీ కళాశాల తిరుమలగిరి మండల కేంద్రంలో జూనియర్ కళాశాల కట్టించలేదని విద్యార్థులు చాలా దూరం పోయి చదువుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఈ ప్రాంతంలో అంతర్గత రోడ్లు మొత్తం గుంతలమయమై పోయాయని ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో రోడ్లు వేయడం గాని కాలేజీలు నిర్మించడం గాని హాస్పటళ్లు కట్టించడం గాని గుర్తు లేదా అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పథకాలను రాజకీయాలకతీతంగా పేదవారికి అందేవిధంగా అధికారులు గ్రామసభల ద్వారా గుర్తించి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సభ్యుడు కందాల శంకర్‌రెడ్డి, పార్టీ మాజీ జడ్పిటిసి విజయమ్మ, మల్లయ్య, యాదగిరి, వెంకన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం హాయాంలో కులవృత్తులకు దక్కిన ఆత్మగౌరవం

**కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త**

సిఎం కెసిఆర్ పాలనలో కులవృత్తులకు పూర్వవైభవం కల్పించి వారిని ఆదరించడంతో ఆర్థికంగా బలోపేతం అవుతున్నారని ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హైదరాబాదు రోడ్డులోని రైతు వేదిక పక్కన శాలివాహన సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన, వడ్డెర సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ, సాగర్ రోడ్డులో మోటర్ మెకానికల్ అసోషియేషన్ సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులకు, పేద ఆడపిల్లలు, వృద్ధులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకొని రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు వంటి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలోనే ఇదంతా సాధ్యమైందన్నారు. రానున్న ఎన్నికల్లో పనిచేసే బిఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో మూడోసారి సిఎంగా కెసిఆర్



హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మండల రైతు బంధు అధ్యక్షుడు లింగారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దస్రునాయక్, సర్పంచ్‌లు లింగం యాదవ్, రమేష్, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌యాదవ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, రాష్ట్ర శాలివాహన సంఘం యువజన అధ్యక్షుడు సాయి, కుమ్మరి సంఘం మండల కన్వీనర్ రాము, కో కన్వీనర్ జంగయ్య, యాదగిరి, చంద్రయ్య, శ్రీధర్, శ్రీను, శేఖర్ యాదవ్, తిరుమల తిరుపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## మా స్థలాన్ని మాకే ఇవ్వాలి

**కొండమల్లేపల్లి 09 ప్రభాతవార్త**

తమకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఇళ్ల నిర్మాణం కోసం భూమిని చదును చేసి పనులు చేస్తుండగా పోలీసులు, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు వచ్చి పనులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే కొండమల్లేపల్లి పట్టణంలో హైదరాబాద్ రోడ్డులోని మల్లెలగుట్ట సమీపంలో సర్వే నెంబర్ 107లో 12.06 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో 2004లో 1.10 ఎకరాలలో 45 మందికి పట్టణానికి చెందిన నాయిబ్రహ్మణులకు అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలను పంపిణీ చేసింది. ఏడాది క్రితం నాయిబ్రహ్మణులంతా చందాలు వేసుకొని సుమారు రూ.12 లక్షలతో గుట్టలున్న భూమిని చదును చేసుకున్నారు. అదే సమయంలో వారికి కేటాయించిన భూమిలో ఏళ్ల గడవడంతో రెవెన్యూ అధికారులు నిబంధనల మేరకు పట్టాలు రద్దు చేసి అదే స్థలాన్ని పోలీస్ స్టేషన్ నిర్మాణానికి జిల్లా పాలనాధికారి ఉత్తర్వులు జారీ చేయగా పోలీసులు అప్పుడు హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. తమకు కేటాయించిన స్థలాన్ని తమకే చెందేలా చూడాలని నాయిబ్రహ్మణులు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలకు వచ్చిన ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లి తమ భూమిని తమకే ఇప్పించాలని నాయిబ్రహ్మణులు కోరగా ఆయన వెంటనే స్పందించి మీ పట్టాల భూమి మీకే ఇస్తామని పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం వేరేచోట ప్రభుత్వ స్థలాన్ని కేటాయించేలా చూస్తానని సుముఖుత వ్యక్తం చేయడంతో పాటు మీకు కేటాయించిన స్థలంలో మీరే ఇళ్లుకట్టుకునేలాఅధికారులతో మాట్లాడుతానని చెప్పడంతో నాయిబ్రహ్మణులు సంతోషంతో తమకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రణాళిక చేసుకుంటుండగా పోలీసులు వచ్చి వారిని హెచ్చరించారు. దీంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.. ఏదేమైన ఉన్నతాధికారుల ఆదేశాలను వ్యవహరిస్తామని చెప్పారు.




# నూతన ఎస్ఐగా సైదులు

**నాగారం 09 ప్రభాతవార్త**



నాగారం మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎర్ర సైదులు గౌడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సూర్యాపేట రూరల్ ఎస్ఐగా పనిచేసి బదిలీపై నాగారం వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ముత్తయ్యను విఆర్‌కు అటాచ్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకటరాములు, కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

## మూడోసారి అధికారంలోకి బిఆర్ఎస్

**అడ్డగూడూరు 09 ప్రభాతవార్త**



రాష్ట్రంలో మూడోసారి కూడా బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని బిఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు కమ్మంపాటి నరేందర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను బిఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ని మూడోసారి గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

## క్రీడా సామాగ్రిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి


**నాగారం 09 ప్రభాతవార్త**



యువకులు క్రీడాకారులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కుంభం కర్ణాకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా సామాగ్రిని యువకులకు అందజేసి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. యువకులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం యువకులకు ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా దుస్తులు, క్రికెట్ కిట్టు, వాలీబాల్స్, డంబెల్స్ తదితర క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శోభన్‌బాబు, వార్డు సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లక్ష్మయ్యకు సన్మానం

**తిరుమలగిరి 09 ప్రభాతవార్త**



జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా నియమితులైన కందుకూరి లక్ష్మయ్యను మున్సిపాల్టీలోని స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు ఈశ్వరాచారి, మల్లికార్జున చారి, చిట్టిబాబు, బులియన్, ఉడుత శివకుమార్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# గత నెలలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఎమ్మెల్యే

## - మండలకేంద్రానికి రూ.35 లక్షల నిధులు మంజూరు

మునుగోడు అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పాత ఎసీ్స కాలనీతోపాటు వివిధ కాలనీలను గత నెలలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించిన అస్థవ్యస్తంగా ఉన్న మురికి కాలువలు, సిసి రోడ్డు పనులకు నిధులు కేటాయించమని గ్రామ ఉప సర్పంచ్, కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరలో మండలకేంద్రంలోని పలు సమస్యలకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు రూ.35 లక్షలను శనివారం మంజూరు చేయించారు. ఇందులో రూ.10 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, రూ.25 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కే ంద్రం అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను, ఎంపిటిసి ఈద నిర్మల శరత్‌బాబు, పంచాయితీ కార్యదర్శి మురళీ మోహన్, వార్డు సభ్యులు మిర్యాల మధుకర్, యడవెల్లి సురేష్, ఎర్రబెల్లి శంకరరెడ్డి, యట రామస్వామి, నరేష్, నాయకులు పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, పందుల పర్వతాలు, పందుల పాపయ్య, పందుల లింగసా ్వమి, దుబ్బ రవి, పోతె రాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన రేషన్ దకాణాన్ని ప్రారంభించిన ఎంపిపి కళ్యాణి రవికుమార్

చండూరు,9అక్టోబర్, ప్రభాతవార్త:



గట్టుప్పల్ మండల పరిధిలోని శేరిగూడెం గ్రామంలో నూనతంగా ఏర్పాటైన చౌకధరల దుకాణాన్ని సోమవారం ఎంపిపి పల్లె కళ్యాణి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు రేషన్ సరుకుల కోసం కమ్మగూడెం వెళ్లి తెచుకునేవారని, ఇప్పుడు వారికి అలాంటి ఇబ్బందిలేకుండా శేరిగూడెంలో రేషన్ దుకాణం ప్రారంభంకావడం సంతోషకరమన్నారు. ప్రజల ఇబ్బందులను గమనించి నూతన రేషన్ దుకాణం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రరెడ్డికి ప్రజలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంకర్ల పద్మనరసింహ, ఎంపిటిసి గొరిగి సత్తయ్య, తహసీల్దార్ లావణ్య, ఆర్ఐ సురేష్, పంచాయతీ కార్యదర్శి వనజ, రేషన్ డీలర్ గుర్రం వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు మద్ది లింగయ్య, ముడిగె మురళి, పంకర్ల వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సాగుకు 24 గంటల కరెంటు ఇవ్వాలని సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ధర్నా

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 9:



సాగుకు 24 గంటల కరెంటు ఇచ్చి పంటలను కాపాడాలని అనుముల మండలంలోని రామడుగు సబ్‌స్టేషన్ వద్ద సోమవారం స్థానిక రైతులు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 12 గంటల లోపు మాత్రమే కరెంటు ఇస్తున్నారని, అది కూడా ప్రణాళికబద్ధంగా లేకుండా ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. సాగు చేసిన పంటలు నీరందక ఎండిపోతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి 24 గంటల కరెంటు అందించి పంటలను కాపాడాలని కోరారు. నిరసన తెలియజేసిన వారిలో రామడుగు రైతులు సుధాకర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. దీనిపై హాలియా ట్రాన్స్‌కో ఏఈ బాలునాయక్‌ను వివరణ కోరగా ఎర్రబెల్లిలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం వల్ల ఇక్కడ రైతులకు దశలవారిగా కరెంటు అందిస్తున్నామని 4,5 రోజుల్లో మరమ్మతలు పూర్తి చేసి సరిపోను విద్యుత్ అందజేస్తామని తెలిపారు.

## సిసి రోడ్డు, డ్రైనేజి కాలువ పనులు ప్రారంభం

చౌటుప్పల్, అక్టోబర్ 9 పభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డులో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, ఆలె నాగరాజు, నాయకులు ఎండి.ఖలీల్, వీరమల్ల యదయ్య, కాలనీ వాసులు తదితరులున్నారు.

## కాన్షిరాంకు ఘన నివాళులు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



బిఎస్పీ ఆధ్వర్యంలో మండలంలోని చౌడంపల్లి గ్రామంలో మాన్యవర్ కాన్షిరాం 17 వర్ధంతి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. ఈ సందర్భంగా బిఎస్పీ మండల అధ్యక్షుడు చెరుకుపల్లి శాంతి కుమార్ మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం - మహుజన సమాజాన్ని నిర్మిద్దాం అంటూ దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిన గొప్ప సంఘ సంస్కర్త అని కీర్తించారు. కులాన్ని కులంతోనే జయించాలని అని ఆయన ఇచ్చిన నినాదాన్ని ప్రతి ఒక్కరూ అవపోసన పట్టించుకుని ఎన్నికల్లో దాని ప్రభావాన్ని చూపించాలని పిలుపునిచ్చారు. 1984లో ఆయన ద్వారా స్థాపించబడిన బిఎస్పి 1996 నాటికి జాతీయ పార్టీగా అవతరించిందని నేడు దేశ రాజకీయాల్లో ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని ఇది ప్రజల పార్టీ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియకులు చెరుపల్లి నందు, నాగరాజు, వేణు, విష్ణు, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ వర్ధంతి

కట్టంగూర్, అక్టోబర్ 9 ప్రభాతవార్త



బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ 17వ వర్ధంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బిఎస్‌పి మండలపార్టీ అధ్యక్షులు మేడి శ్రీనివాస్ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కాన్షీరామ్ సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు ఏరు వెంకన్న, బోడ సందీప్, సంజీవ, మేడి నాగేష్, ఏర్పుల మల్లేష్, బట్టి అంతయ్య, పిల్లి గణేష్, మునుగోటి రాణి, బుడపూరి లక్ష్మమ్మ, మేడి హేమలత, ఊట్కూరి సైదులు, ఊట్కూరి సరిత, మునుగోటి పూలమ్మ, మునుగోటి రాధా, మేడి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

మర్రిగూడ,9అక్టోబర్, ప్రభాతవార్త:



మృతుల అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం జైపాల్‌రెడ్డి మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన కలకొండ కొండయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న కళ్లెం జైపాల్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిదంగా అదే గ్రామానికి చెందిన ఐలగోని యాదయ్య మృతి చెందగా ,కుటుంబసభ్యులను పరామర్శించి, 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ఎవరికి ఏ ఆపదవచ్చినా నేన్నానంటూ ఆయన ముందుకు వచ్చి ఆదుకుంటారని ఆయనను గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు కొలుకులపల్లి శంకర్, సర్పంచ్ పోల జంగయ్య, కళ్లెం ముచ్చన్‌రెడ్డి, అయితపాక రఘు, వల్లపు కృష్ణయ్య, సిరసవాడ ప్రకాష్, బొమ్మ శ్రీశైలం, వల్లపు కృష్ణయ్య తదితరులు మృతులకు నివాళులర్పించారు.

## ఎన్నికలకోడ్ ఉల్లంఘనపై అధికారుల కొరడా

మర్రిగూడ,9అక్టోబర్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోమవారం మద్యాహ్నం ఎన్నికలకోడ్ రావడంతో మర్రిగూడ మండల కేంద్రంలో ఉన్న ఆయా పార్టీల ఫ్లెక్సీలను, నోటీసులను ,గోడ రాతలను తొలగించడంలో సంబందిత అధికారులు నిమగ్నమయ్యారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్‌రావు, ఇన్చార్జ తహసీల్దార్ తారకరామన్, ఇన్చార్జ ఎంపిఓ యూసబ్ ,సిబ్బంది ,తదితరులున్నారు.

## అర్హులను కూడా అనర్హులుగా ప్రకటించారు

### తమకు న్యాయం చేయాలని అభ్యర్థన

నార్కట్‌పల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిరుపేదలకు సొంతింటి కల సాకారం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రవేశ ఎట్టి గృహలక్ష్మి పథకానికి నిరుపేదలు సొంతిల్లు లేనివారిని అనర్హులని ప్రకటించి వారికి పథకం అమలు కాకుండా చేశారని అర్హుల తరఫున జిల్లా కలెక్టర్‌కు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా వినతి పత్రాన్ని అందించి వారికి న్యాయం చేయాలని కోరారు మండలంలోని నక్కలపల్లి గ్రామస్థులు. అధికారులు ఈ విషయమై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

# నేటి కెటిఆర్ పర్యటన రద్దు

మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ పురపాలకశాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈనెల 10న నిర్వహించనున్న పర్యటన రద్దు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అందించిన సమాచారం మేరకు రద్దు అయినట్లు తెలిసింది. భారత ఎన్నికల కమిషన్ ఐదు రాష్ట్రాల ఎన్నికల నిర్వహణలో భాగంగా సోమవారం ప్రకటించడం ఎన్నికల షెడ్యూల్‌లో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ వెంటనే అమల్లోకి వచ్చినందున, ఎన్నికల కమిషన్ మార్గ నిర్దేశాల మేరకు ఎలాంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేపట్టకూడదనే ఆదేశాల మేరకు పర్యటన రద్దు అయినట్లు తెలిసింది. స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కెటిఆర్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాటు చేశారు.

# ఎస్ఐలుగా పదోన్నతి



**ప్రభాతవార్త సూర్యాపేట :** జిల్లాలో నలుగురు ఎఎస్ఐలకు ఎస్ఐలుగా పదోన్నతి లభించింది. మల్లేష్, యాదయ్య, విల్సన్, నీలిమా ఎస్ఐలుగా పదోన్నతి పొందడంతో సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి రాజేంద్రప్రసాద్ వారిని అభినందించారు. సమస్యలతో పోలీసుస్టేషన్‌కు వచ్చేవారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. పదోన్నతులతో బాధ్యత మరింత పెరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసుసంఘం అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, తదితరులుపాల్గొన్నారు.

# అల్పహారాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**తిరుమలగిరి 09 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పహారాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అదనపు కలెక్టర్ వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రవర్తనానియమావళిని విధిగా పాటించాలి: కలెక్టర్

**నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఆదర్శ ప్రవర్తనానియమావళిని విధిగా పాటించాలని జిల్లా పాలనాధికారి ఆర్.వి.కర్ణన్ అన్నారు. సోమవారం తన కార్యాలయ చాంబర్లో జిల్లా పోలీస్ అధికారి అపూర్వరావుతో కలిసి గుర్తింపు పొందిన రాజరీయ పార్టీల ప్రతినిధులతో రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ఎన్నికల షెడ్యూలు ఓటర్ జాబితా, ఎన్నికల ప్రవర్తనానియమావళిని, పోలింగ్‌కేంద్రాల గుర్తింపు, మౌళిక వసతుల కల్పన తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. భారత ఎన్నికల కమిషన్ సోమవారం జారీ చేసిన ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, దానిని గమనించి అందరూ సహకరించాలన్నారు. ప్రజా ప్రార్థించే చట్టం 1951 అనుసరించి 77(1), 122ఎ ప్రకారం పేర్కొన్న నిబంధనలు, ఐపిసి 171 హెచ్, 171 బి, 171 సి నిబంధనలపై వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గరిష్టంగా నల్లబై లక్షల వ్యయ పరిమితి ఉందని, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో 24గంటల్లో, రైల్వే స్టేషన్లో 48 గంటల్లో ప్రైవేట్ అస్తుల (గోడల)పై గల ప్రచార రాతలు, పోస్టర్లను తొలగించాలన్నారు. ఎన్నికల వ్యయ నియంత్రణ, మోడల్ కోడ్ అప్ కండక్ట్ అమలుకు ఎఈఓలను



అకౌంటింగ్ తదితర టీములను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో శంకర్‌నాయక్, అశోక్(కాంగ్రెస్), మల్లిఖార్జున్(టిడిపి), ఎండి రజియోద్దీన్(ఎంఐఎం), పి.లింగస్వామి (బిజెపి), నర్సిరెడ్డి (సిపిఐఎం) తదితరులు పాల్గొన్నారు.

# అమలులో ఎన్నికల ప్రవర్తనానియమావళి



**ప్రభాతవార్త సూర్యాపేట :** ఎన్నికల షెడ్యూల్ విడుదలైనందున ప్రవర్తనానియమావళి అమలులో ఉంటుందని ఎన్నికలనిర్వహణలో భాగంగా ఎంసిసిని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు నవంబర్ 30న జరుగుతాయని, నవంబర్ 3న గెజిట్ నోటిఫికేషన్ ప్రకటిస్తారన్నారు. సూర్యాపేట జిల్లాలో 9 లక్షల 64 వేల 346 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. పురుష ఓటర్లు 4,75,375, మహిళా ఓటర్లు 4,88,375 ఇతరులు 57 మంది సర్వీసు ఓటర్లు 477 మంది ఎన్ఆర్ఐలు 92 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్ని కేంద్రాల్లో వసతులు కల్పించామన్నారు. ఎన్నికల కమిషన్ సూచన మేరకు వికలాంగులు, వృద్దులకు పోస్టల్ బ్యాలెంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వికలాంగుల ఓటర్లు 17,214 మంది 80 సంవత్సరాలు నిండిన వృద్ధ ఓటర్లు 15,881 మంది ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు పిఒ,ఎపిఒ, ఓపిఒ 7,200 మంది సిబ్బందిని సిద్దం చేశామన్నారు. అన్ని పోలింగ్‌కేంద్రాల్లో సిసి కెమెరాలు,వెబ్‌క్యాస్టింగ్ ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, బిఎస్‌టి, పివిటి టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతాయన్నారు. ఫాం-6,7,8 ల ప్రక్రియ నిరంతరం ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణకు ఓటింగ్ సామగ్రి బియులు 2435, సియులు 1911 వివిప్యాట్‌లు 1863 అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లాలో కొన్ని పోలింగ్ కేంద్రాలను మోడల్‌కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతిష్టమైన పోలీసుభద్రత నడుమ ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. 76 సెషన్ల పారామిలిటరీ బలగాలను ఎన్నికల విధుల్లో పాల్గొంటాయన్నారు. 2500 మంది పై చిలుకు పోలీసుసిబ్బందితో పటిష్టమైన పోలీసుబందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అంతర్‌రాష్ట్ర సరిహద్దుల్లో 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చిమిర్యాల, మటంపల్లి, మహంకాళిగూడెం, పులిచింతల ప్రాజెక్టు, బుగ్గమాదారం, దొండపహాడ్, వామాపురం ఎక్స్ రోడ్డు వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో టేకుమట్ల మద్దిరాల, తిరుమలగిరి, మోతె మండలాల సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంగా ఉంటాయన్నారు. సివిజల్ యాప్ ద్వారా ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి అంశాలపై ఫిర్యాదులను ప్రతిపౌరుడు చేయవచ్చన్నారు. అక్రమ మద్యం సరఫరా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, అదనపు ఎస్పి నాగేశ్వర్‌రావు, డిఎస్‌పిలు నాగభూషణం, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పక్కడ్బందీగా అమలు చేస్తాం

## -ప్రశాంతంగా ఎన్నికలను నిర్వహిస్తాం కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాతో ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున ఎన్నికల నిబంధనలు అమలులోనికి వచ్చాయని, నవంబరు 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని, నవంబరు 30న పోలింగ్, డిసెంబరు 3న కౌటింగ్ జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 17 మండలాలలో 12 మండలాలు జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించినవి, వీటిలో ఇవిఎం యంత్రాలతో పాటు అన్ని పనులను నిర్వహించడం జరుగుతుంనది, మిగిలిన 5 మండలాలకు సంబంధించి పోలింగ్ స్టేషన్‌ల ఏర్పాటు, సిబ్బంది నియామకం మన జిల్లా యంత్రాగమే నిర్వహిస్తుంనది, ఈవిఎం యంత్రాలు, ర్యాండమైజేషన్ మాత్రము సంబంధిత జిల్లాల హెడ్ క్వార్టర్స్ వారు నిర్వహిస్తారని తెలిపారు. 17 మండలాలలకు సంబంధించి ఎన్ఫోర్స్మెంట్, ఎన్నికల కోడ్‌ను మన జిల్లా యంత్రాంగమే పర్యవేక్షిస్తుందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ టీములకు సంబంధించి ఎన్నికల శిక్షణ ఇచ్చామని, కోడ్ అమలులోనికి వచ్చిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్, టీములను క్షేత్రస్థాయికి పంపించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టరేటులో 1950 నెంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సి విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తామని, వంద నిమిషాలలో ఫిర్యాదును పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్‌ను ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఓటు నమోదు సంబంధించి నామినేషన్ ఆఖరు రోజు వరకు కూడా దరఖాస్తులను పరిష్కరిస్తామని తెలిపారు. రెండవ సవరణ జాబితా ద్వారా 5407 దరఖాస్తులను(డెత్, డూప్లికేట్, మిగ్రేట్) సంబంధించి వివిధ కారణములతో తొలగించడం జరిగిందని, ఇందుకు సంబంధించి ప్రతి ఒక్క దరఖాస్తును పర్సనల్‌గా పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్టాటిస్టికల్ సర్వైవల్ టీములు నియోజకవర్గానికి 3 చొప్పున



చెక్ పోస్టుల వద్ద 24 గంటల నిఘా నిర్వహిస్తామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతను వివిధ ప్రచార కార్యక్రమాల ద్వారా ఓటర్లుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మీడియా సిబ్బంది కూడా తమ ఓటును ఓటరు హెల్ప్‌లైణన ద్వారా చెక్ చేసుకోవాలని, లేని వారు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి గత 2018 ఎన్నికలలో 53 కేసులు నమోదు చేయడం, రూ.53 లక్షల 29వేల పట్టుకోవడం జరిగిందని, 236 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, 17 ఆయుధాలను సరెండర్ చేసుకోవడం జరిగిందని, 2019 ఎన్నికలలో 39 కేసులు నమోదు కావడం జరిగిందని, రూ.12,50,400 పట్టుకోవడం జరిగిందని తెలిపారు. బెల్ట్ షాపు ఉండకుండా, అక్రమ మద్యం రవాణా జరగకుండా నిఘా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటరు ఎపిక్ కార్డులు పోస్టాఫీసుల ద్వారా పంపిణీ చేస్తామని, సోషల్ మీడియాపై పర్యవేక్షణ ఉంటుందని, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసీవింగ్ కేంద్రాలు, కౌంటిక్ కేంద్రాలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కర రావు, ఎన్నికల సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.